టాప్ న్యూస్



## నన్ను టార్గెట్ చేశారు

- చట్టం అందరికీ సమానమా లేక ఎంపిక చేసిన వారే టార్గెటా?
- ఐఎఎస్ స్మితా సభర్వాల్ సంచలన కామెంట్స్
- పోలీసుల విచారణకు హాజరైన ఐఎఎస్ అధికారిణి
- అనంతరం ఎక్స్ లో సంచలన పోస్ట్

02



## పెళ్లిపై నాకు నమ్మకం లేదు

- నటి త్రిష సెన్సేషనల్ కామెంట్స్
- పెళ్లి అయినా, కాకపోయినా ఫరవాలేదు

02



## దటీజ్.. సీతక్క

- ధన్నూర్ ప్రజల దశబ్దాల కల.. నెరవేర్చిన మంత్రి సీతక్క
- బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన.. ప్రజల హర్షా తిరేకాలు

03

ANN తెలుగు

Follow: @ANNTELUGU

20-04-2025

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 139 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



**కంది రామచంద్రారెడ్డి**

***వీకెండ్ అనాలసిస్***

తెలంగాణ ప్రభుత్వ పథకాలు గాడినపడుతున్నాయి. పథకాలు ప్రారంభించినా.. అమలులో తడబాట్ల కారణంగా ఎదురైన సమస్యల నుండి ప్రభుత్వం పాఠాలు నేర్చుకున్నట్లు కనబడుతోంది. సన్నబియ్యం పథకం, భూ భారతి రాష్ట్ర సర్కారుకు పాజిటివ్ ఇమేజ్ తీసుకొచ్చాయి. ఎస్సీవర్గీకరణ, బిసి బిల్లు తో పాటు ఉపాధి అవకాశాల మెరుగుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై ప్రజల్లో సానుకూలత కనబడుతోంది. పెద్ద నిర్ణయాలు తీసుకుంటూ.. కాంగ్రెస్ పార్టీ పెద్దగా పబ్లిసిటీ చేసుకోకున్నా, ప్రజల్లో మాత్రం సర్కారుపై నమ్మకం కలుగుతోంది. రజతోత్సవ సభ ద్వారా గులాబీదళపతి కేసీఆర్ మరోసారి బయటకు రానుండగా, లోక్ సభ ఎన్నికల తర్వాత ఇపుడు మళ్ళీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఓవైపు కాంగ్రెస్ ప్రగతివ్యూహం, బిఆర్ఎస్ రాజకీయతంత్రం, బిజెపి స్థానిక వ్యూహాలు తెలంగాణ రాజకీయాల్లో వేడి పుట్టిస్తున్నాయి.

**- తాజా రాజకీయాలపై ఎఎన్ఎన్ సీఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్**


ఎడిటోరియల్ పేజీ 4లో



# ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు హైడ్రా షాక్

## హైటెక్ సిటీ సమీపంలో 2వేల కోట్ల విలువైన స్థలంలో కూల్చివేతలు

- 17 ఎకరాల ప్రభుత్వస్థలం అక్రమించిన మైలవరం ఎమ్మెల్యే వసంత
- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆక్రమణలపై హైడ్రా సీరియస్
- ఫామ్ హౌజ్ షెడ్ల కూల్చివేత.. ప్రభుత్వ స్థల బోర్డు ఏర్పాటు
- సీఎం రేవంత్ విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో షాక్
- ఎవరైనా సరే.. తగ్గేదెలే అంటున్న తెలంగాణ అధికారులు
- మియాపూర్, తుర్కయంజాల్ లో కూడా.. భారీ కూల్చివేతలు



**హైదరాబాద్, మహా :** హైడ్రా మళ్ళీ హడలెత్తించింది. హైటెక్ సిటీ సమీపంలో 2వేల కోట్ల సర్కారు స్థలానికి ఎసరుపెట్టిన పెద్దలపై ఆగ్రహించింది. నోటీసులిచ్చి.. విచారించి కూల్చివేతలు మొదలుపెట్టింది. ఆంధ్రప్రదేశ్ కు చెందిన అధికారపార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే అయినా.. కూల్చివేతల విషయంలో డోన్ట్ కేర్ అంటూ హైడ్రా యాక్షన్ లోకి దిగింది. తప్పుచేస్తే.. ఎవరికైనా ఒకటే చట్టం అంటూ అధికారులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి విదేశీపర్యటనలో ఉన్న సమయంలో ఈ భారీ కూల్చివేతలు జరిగాయి. హైదరాబాద్ లో టిడిపి ఎమ్మెల్యే ఆక్రమణ స్థలంలో ఫామ్ హౌజ్, ఆఫీసు, షెడ్లు కూల్చివేతలతో.. అమరావతిలో రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. హైదరాబాద్ హైటెక్ సిటీ సమీపంలోనే ప్రభుత్వభూమిలో ఎమ్మెల్యే కబ్జాలున్నాయని తెలంగాణ ప్రభుత్వ అధికారులు ప్రకటించారు.

మిగతా 2లో

## ఆ 39 ఎకరాలు సర్కారు భూమే


### హైడ్రా సీపీ రంగనాథ్ రియాక్షన్

హఫీజ్‌పేట్‌లోని సర్వే నెంబర్ 79/1 పూర్తిగా అక్రమమని హైడ్రా సీపీ రంగనాథ్ స్పష్టం చేశారు. ఆ 39 ఎకరాల భూమి పూర్తిగా ప్రభుత్వానిదేనని, దానిని కాపాడాల్సిన బాధ్యత హైడ్రాపై ఉందని ఆయన అన్నారు. ఆ భూమి ప్రొహిబిషన్ లిస్ట్‌లో ఉందని, హైకోర్టు డివిజన్ బెంచ్‌లో కేసు నడుస్తోందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తనను కలిశారని, హైడ్రా విచారణలో అది ప్రభుత్వ భూమి అని తేలిందని ఆయన పేర్కొన్నారు. హైడ్రాకు ఎవరైనా సమానమేనని, అక్రమ నిర్మాణాలు ఎక్కడ ఉన్నా చర్యలు తప్పవని ఆయన తేల్చిచెప్పారు.

## నా జీవిత లక్ష్యం సత్యాన్ని అన్వేషించడమే

### సత్యం, ధైర్యం.. ఆ రెండూ నెహ్రూ నుంచే వారసత్వంగా పొందా

- లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ
- సందీప్ దీక్షిత్‌తో రాహుల్ గాంధీ పాడ్ కాస్ట్
- నెహ్రూ నుంచి ప్రేరణ పొందిన విషయాలను షేర్ చేసుకున్న రాహుల్



**మహా:** భారతదేశానికి స్వేచ్ఛను సాధించడంలో, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడే ధైర్యాన్ని ఇవ్వడమే మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వారసత్వం అని కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. దేశానికి మొదటి ప్రధానమంత్రి అయిన తన ముత్తాత నుంచి సత్యం, ధైర్యాన్ని వారసత్వంగా పొందినట్లు తెలిపారు. పార్టీ నాయకుడు సందీప్ దీక్షిత్‌తో జరిగిన పాడ్‌కాస్ట్‌లో ఈ మేరకు మాట్లాడారు. 'నెహ్రూ మాకు రాజకీయాలు నేర్పలేదు. భయాన్ని ఎదుర్కోవడం, సత్యం కోసం నిలబడాలనే మాకు నేర్పించారు. అణచివేతను ఎదిరించి చివరకు స్వేచ్ఛను పొందే ధైర్యాన్ని భారతీయులకు అందించారు. చివరకు స్వేచ్ఛను సాధించడానికి ప్రేరణ ఇచ్చారు.

మిగతా 2లో

## ఓటింగ్‌కు బీఆర్ఎస్ దూరం

### ప్రకటించిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- విప్ జారీ చేస్తామని వెల్లడి
- హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికపై కేటీఆర్ క్లారిటీ



**మహా :** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో ఓటింగ్‌కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. గీత దాటితే వేటు తప్పదని సొంత పార్టీ నేతలకు కేటీఆర్ హెచ్చరించారు. ఓటింగ్‌కు దూరంగా ఉండాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు, కార్పొరేటర్లకు కేటీఆర్ హుకుం జారీ చేశారు. ఈనెల 24వ తేదీన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓటింగ్ జరుగనుంది. పార్టీ నేతలకు విప్ జారీ చేస్తామని, విప్ ధిక్కరిస్తే పార్టీ నుంచి బహిష్కరణ తప్పదని కేటీఆర్ స్పష్టం చేశారు.

మిగతా 3లో



## ముర్కరాజ్ గుట్టపై... మావోయిస్టుల బంకర్

- బంకర్ లో దాచిన సామాన్లు స్వాధీనం
- రహస్య స్థావరాలను ధ్వంసం చేసిన కోబ్రా

03

## ధాన్యం దిగుబడిలో రికార్డు సృష్టించిన తెలంగాణ

### కొనుగోళ్ళకు ఏర్పాట్లు పూర్తి

- కొనుగోలు ఏర్పాట్లను కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలి
- 127.50 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా
- 70.13లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు
- వానాకాలం, యాసంగి కలిపి 281 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి : మంత్రి ఉత్తమ్

**మహా :** రాష్ట్రంలో యాసంగి సీజన్ లో రికార్డ్ స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అవుతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రబీ సీజన్ లో ఉత్పత్తి అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలిపారు.

మిగతా 2లో




## ఉద్యోగమిస్తారా... దూకి చావ మంటారా

- బంజారాహిల్స్‌లో యువతి హల్‌చల్
- ఆసుపత్రి బిల్డింగ్ పైనుంచి దూకేస్తానంటూ హంగామా
- మూడు గంటల పాటు ట్రాఫిక్ జాం

వివరాలు 3లో

## మంత్రి పొంగులేటికి తప్పిన హెలికాప్టర్ ప్రమాదం

వివరాలు 2లో

## మాతృభూమి అభివృద్ధిలో భాగస్వాములవ్వండి

- జపాన్ తెలుగు సమాఖ్య స్వాగత సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పిలుపు
- మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్ తెలంగాణ ప్రగతికి కీలకం
- మీ ఆలోచనలు రాష్ట్రప్రభుత్వంతో పంచుకోండి.. ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ అభివృద్ధి



**మహా:** ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను అభివృద్ధి చేయాలనుకుంటున్న తన ప్రయత్నాలకు మద్దతుగా జపాన్ లోని తెలుగువారంతా మాతృభూమి తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. జపాన్ తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. తెలంగాణలో పెట్టుబడులు పెరగాలి, పరిశ్రమలు పెరగాలి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే మా ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిలో మీ అందరి సహకారం అవసరమని.. ఎవరికి చేతనైనంత వారు చేయగలిగింది చేస్తే.. ప్రపంచంతోనే మనం పోటీ పడొచ్చన్నారు. మీ ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండని..సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం ఏమిటో మీకు తెలుసన్నారు.

మిగతా 2లో

# ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు హైడ్రా షాక్



(మొదటిపేజీ తరువాయి)
హైడ్రా కూల్చివేసిన భూములు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు చెందినవి కావడంతో ఈ వ్యవహారం రెండు రాష్ట్రాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒక సిట్టింగ్ ఎమ్మెల్యేకు చెందిన ఆస్తులను హైడ్రా కూల్చివేయడం ఇదే మొదటిసారి. అందులోనూ ఏపీ అధికార పార్టీ ఎమ్మెల్యే భూముల్లో నిర్మించిన కట్టడాలను హైడ్రా బుల్డోజర్లు నేలమట్టం చేయడం.. ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. హఫీజ్‌పేట్‌లోని సర్వే నెంబర్ 79లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌కు 39 ఎకరాల భూమి ఉంది. ఇందులో 5 ఎకరాలు రైల్వే లైన్ల కోసం పోగా మిగిలిన 34 ఎకరాలు వసంత కృష్ణ ఆధీనంలో ఉంది. కొంత స్థలంలో విల్లాలు, అపార్ట్‌మెంట్లు నిర్మించగా.. మిగిలిన 17 ఎకరాల ఖాళీ స్థలంలో కోనేరు మురళీకృష్ణకు చెందిన కెఎంకె సంస్థ భారీ షెడ్లను నిర్మించింది. ఈ షెడ్లలో సినిమా షూటింగ్‌లకు సంబంధించిన సామాగ్రి ఉంచారు. హైడ్రా అధికారులు ఈ 17 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదని.. ఇక్కడ అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని చెబుతున్నారు. హైడ్రా అధికారులు రంగంలోకి దిగి.. వాణిజ్య షెడ్లను నేలమట్టం చేశారు. ఈ కూల్చివేతలను అడ్డుకునేందుకు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కుటుంబ సభ్యులు ప్రయత్నించారు. అయితే, భారీ పోలీసు బందోబస్తు మధ్య హైడ్రా అధికారులు ఫామ్ హౌస్ కూల్చివేతలు చేపట్టారు. సర్వే నంబర్ 79లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని అధికారులు అక్కడ బోర్డు కూడా ఏర్పాటు చేశారు. కూల్చివేసిన నిర్మాణాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు చెందిన కార్యాలయం కూడా ఉంది. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఫామ్ హౌస్‌తో పాటు కార్యాలయాన్ని నిర్మించినట్లు హైడ్రా అధికారులు తెలిపారు. సుప్రీంకోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉండగానే ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని, సర్వే నంబర్ 79లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిందని అధికారులు వెల్లడించారు.

**హైడ్రా కూల్చివేతలపై వసంత కృష్ణ స్పందన**

హైడ్రా చర్యలపై ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను 2005లో ఆ భూమిని కొనుగోలు చేశానని తెలిపారు. అర్బన్ సీలింగ్ యాక్ట్ కింద అప్పటి ప్రభుత్వం తనకు నోటీసులు ఇవ్వగా, తాను రెగ్యులరైజేషన్ ఫీజు చెల్లించి 2006 లోనే తన భూమిని క్రమబద్ధీకరించుకున్నానని చెప్పారు. రిజిస్ట్రేషన్ చేసుకుని 20 ఏళ్లు అవుతోందని, ఆ భూమిపై ఎలాంటి కేసులు కూడా లేవని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల హైడ్రా నుంచి తనకు నోటీసులు వచ్చాయని, తాను స్వయంగా హైడ్రా చీఫ్ రంగనాథ్‌ను కలిసి తన భూమికి సంబంధించిన అన్ని పత్రాలు సమర్పించానని ఆయన తెలిపారు. అయితే హైడ్రా మాత్రం అవి ప్రభుత్వ భూములు అని అంటోందని, గతంలో సుప్రీంకోర్టు సైతం ఈ వివాదంపై తీర్పునిచ్చిందని, అవి ప్రైవేట్ భూములేనని తేల్చి చెప్పిందని ఎమ్మెల్యే వసంత అన్నారు. అలాంటిది, ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఉదయం హైడ్రా సిబ్బంది తన కార్యాలయాన్ని కూల్చివేయడం అన్యాయం, అక్రమం మరియు దారుణమని ఆయన మండిపడ్డారు. అందులో విలువైన డాక్యుమెంట్లు, రికార్డులు ఉన్నాయని, అవి తీసుకునే సమయం కూడా ఇవ్వలేదని ఆయన వాపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో లేని సమయంలో హైడ్రా ఇలా రెచ్చిపోవడమేంటని ఆయన ప్రశ్నించారు. సీఎం ఉన్నట్లయితే తాను స్వయంగా కలిసి తన గోడు వెళ్లబోసుకునేవాడినని అన్నారు. జరిగిన అన్యాయంపై న్యాయపోరాటం చేస్తానని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు.

## నా జీవిత లక్ష్యం సత్యాన్ని అన్వేషించడమే



(మొదటిపేజీ తరువాయి)
కేవలం రాజకీయ నాయకుడే కాదు, ఆయన అన్వేషకుడు కూడా. సత్యం, ధైర్యం ఆయన నుంచే నేను వారసత్వంగా పొందాను. అన్వేషించడం, ప్రశ్నించడం, ఉత్సుకతతో పాతుకుపోవడం ఇది నా రక్తంలోనే ఉంది. నా జీవిత లక్ష్యం కూడా సత్యాన్ని అన్వేషించడమే. ఆ సత్యాన్వేషణే ఆయన జీవితాన్ని నిర్మించిన ప్రాథమిక సూత్రం. భయంతో స్నేహం చేయడం ఎలా అని గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, పటేల్, బోస్ బోధించేది అదే. గాంధీజీ సత్యం తప్ప మరేమీ లేని సామ్రాజ్యాన్ని నిలబెట్టారు' అని అన్నారు.

**నెహ్రూ గురించి అనేక కథలుగా**

ఇక తన అమ్మమ్మ, మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, నెహ్రూ గురించిన అనేక కథలు తనకు చెబుతూ ఉండేవారని అన్నారు. నెహ్రూ ఎలా తనకు ఇష్టమైన పర్వతాలలో మంచు గడ్డల మధ్య వెళ్లి ప్రమాదంలో పడిపోవడం, జంతువులు ఎలా కుటుంబంలో భాగంగా ఉండేవి, వ్యాయామాన్ని ఎంత మాత్రం మిస్ అవ్వకుండా ఉండేవారని చెప్పేవారని తెలిపారు. ' నా తల్లి ఇప్పటికీ తోటలో పక్షులను గమనిస్తారు. నేను జూడో చేయగలను. ఇవి కేవలం అభిరుచిలే కాదు. అవి మనం ఎవరో తెలుసుకోవడానికి చెప్పే ఒక కిటికీ లాంటివి. మేం అన్నింటిని గమనిస్తూ చుట్టూ ఉన్న ప్రపంచంతో మమేకం అయి ఉంటాం. నిశ్శబ్ద శక్తితోనే సవాళ్లను ఎదుర్కొనే ప్రవృత్తిని కలిగి ఉన్నాం. బిల్‌గేట్స్ లాంటి పెద్దవాళ్లు లేదా సామాన్యులతో మాట్లాడుతున్నా ఒకే విధమైన ఆసక్తితో మాట్లాడతాం. నిజమైన నాయకత్వం అంటే నియంత్రణ కాదు. అది మనిషిపై ప్రేమ. ప్రస్తుత భారతదేశంలో సత్యం అనేది లేకపోయినా నేను నిజం కోసమే నిలబడతా' అని రాహుల్ గాంధీ చెప్పారు.

## మాతృభూమి అభివృద్ధిలో భాగస్వాములవ్వండి

జపాన్ తెలుగు సమాఖ్య స్వాగత సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్ తెలంగాణ ప్రగతికి కీలకం

మీ ఆలోచనలు రాష్ట్రప్రభుత్వంతో పంచుకోండి.. ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ అభివృద్ధి



(మొదటిపేజీ తరువాయి)
బీజేపీ వద్దు.. ఎంఐఎం వద్దు ఇరు పార్టీలకు సమదూరం పాటించాలని కేటీఆర్ ఆదేశించారు. ఈ 24వ తేదీన ఓటింగ్‌కు అందరూ దూరంగా ఉండాలని పార్టీ నేతలకు కేటీఆర్ స్పష్టం చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్ జీహెచ్ఎంసీ ఎమ్మెల్సీ ఎన్నికపై స్పష్టత ఇచ్చారు.

**బీఆర్ఎస్ గ్రాఫ్ పెరిగింది**


ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, చేవెళ్లకు త్వరలో ఉప ఎన్నికలు ఖాయమన్నారు. బీఆర్ఎస్ ఇరవై ఐదేళ్ల పండుగ తెలంగాణ ప్రజల ఇంటి పండుగ అని తెలిపారు. ఎన్టీఆర్ టీడీపీ తర్వాత ఇరవై ఐదేళ్ల పాటు పార్టీని నడిపింది కేసీఆర్ మాత్రమేనని ఉద్ఘాటించారు. టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఎదుర్కొని కేసీఆర్ పార్టీ పెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. కులబలం, ధనబలం లేకుండా కేసీఆర్ పార్టీని స్థాపించారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌కు హైదరాబాద్ నగరంలో గతంలో స్థలం ఇవ్వలేదని గుర్తుచేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీకి ఇస్తే నాటి ప్రభుత్వం ఆఫీసును ఖాళీ చేయించిందని ఆరోపించారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ సూపర్ హిట్ అయిందని ఉద్ఘాటించారు. హైదరాబాద్ బయట కాంగ్రెస్ చేతిలో ప్రజలు మోసపోయారని అన్నారు. రేవంత్ రెడ్డి తన అన్న ఇల్లును ఎందుకు కూలగొట్టరని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చారని అన్నారు. 17నెలల్లో బీఆర్ఎస్ గ్రాఫ్ పెరిగిందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుదేలయిందని అన్నారు. పథకాలకు పైసలు లేవని.. లక్షన్నర కోట్లు పెట్టి మూసీ కడతానని రేవంత్ రెడ్డి ఇప్పుడు అంటున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు.

**భూముల పేరుతో రేవంత్‌రెడ్డి అరాచకాలు..**

హైదరాబాద్‌లో హైడ్రా, మూసీ,సెంట్రల్ యూనివర్సిటీ భూముల పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి అరాచకాలు చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఈ సందర్భంగా సల్మాన్ ఖాన్ కృష్ణ జింకల కేసును ప్రస్తావిస్తూ ఒక్క జింకను చంపిన సల్మాన్ ఖాన్‌ను జైల్లో పెడితే.. మరి నాలుగు జింకలను చంపిన రేవంత్ రెడ్డిని ఏం చేయాలని కేటీఆర్ ప్రశ్నించారు. సందట్లో సడేమియాలా బీజేపీ నేతలు అధికారం కోసం ఆశపడుతున్నారని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ తుఫాన్ ఖాయమని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వ తప్పులపై ఒక్క మాట కూడా మాట్లాడరని కేటీఆర్ నిలదీశారు. ఇద్దరు కేంద్రమంత్రులతో తెలంగాణకు ఎలాంటి ఉపయోగం లేదని విమర్శించారు. 17నెలల్లో తెలంగాణకు బీజేపీ చేసిన ఒక్క పైసా పని లేదని మండిపడ్డారు. పేరు చెప్పకుండా తాను ఒక బీజేపీ ఎంపీని అంటే గుమ్మడి కాయల దొంగల్లాగా అందరూ భుజాలు తడుముకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను నమ్మి మొన్ననే మోసపోయాం, ఈసారి బీజేపీని నమ్మితే మళ్లీ మోసపోతామని ప్రజలు భయపడుతున్నారన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై ఈడీ ఛార్జ్ షీట్ పెడితే రేవంత్‌రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం రేవంత్ రెడ్డిలది దృఢమైన బంధమని ఆరోపించారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో మోదీ ఎందుకు విచారణ చేయించడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## మంత్రి పొంగులేటికి తప్పిన హెలికాప్టర్ ప్రమాదం

**మహా:** తెలంగాణ రెవెన్యూ, సమాచార పౌర శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి హెలికాప్టర్ ప్రమాదం తప్పింది. శనివారం భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సుకు హాజరయ్యేందుకు నాగర్‌కర్నూల్ జిల్లాకు మంత్రి పొంగులేటి, ఎంపీ మల్లు రవి, సంపత్‌కుమార్ హెలికాప్టర్‌లో వెళ్లారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్ లో పైలట్ హెలికాప్టర్ ను ల్యాండింగ్ చేస్తున్నక్రమంలో సిగ్నల్ కోసం బుల్లెట్ ఫైర్ చేశారు.



## పెళ్లిపై నాకు నమ్మకం లేదు

**నటి త్రిష సెన్సేషనల్ కామెంట్స్**

**పెళ్లి అయినా, కాకపోయినా ఫరవాలేదు**

**మహా:** కోలీవుడ్ సీనియర్ నటి త్రిష క్రిష్ణన్ పెళ్లి అయినా, కాకపోయినా తనకు ఫరవాలేదని తేల్చి చెప్పారు. ఈ క్రమంలో వివాహ వ్యవస్థపై తనకు నమ్మకం లేదని ఆమె సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. కమల్ హాసన్‌తో కలిసి త్రిష నటించిన తాజా చిత్రం థగ్ లైఫ్. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న త్రిషకు పెళ్లిపై ప్రశ్న ఎదురైంది. దానికి ఆమె ఇలా షాకింగ్ సమాధానం చెప్పారు. మొత్తంగా తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని త్రిష స్పష్టం చేశారు. ఇక ఆమె సమాధానం విని పక్కనే ఉన్న కమల్ కూడా షాకయ్యారు. ఇదిలా ఉంటే... గత కొంతకాలంగా త్రిష పెళ్లిపై వదంతులు వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. ఆమె ప్రేమలో ఉన్నారని, త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. ఆ పుకార్లను ఆమె తీవ్రంగా ఖండించారు. తన పెళ్లి ఎప్పుడు అవుతుందో తనకే తెలియదన్నారు. కానీ, తన మనసుకు నచ్చిన వ్యక్తి దొరికేతే కచ్చితంగా పెళ్లి చేసుకుంటానని తెలిపారు.

## నన్ను టార్గెట్ చేశారు

చట్టం అందరికీ సమానమా లేక ఎంపిక చేసిన వారే టార్గెటా?

ఐఏఎస్ స్మితా సభర్వాల్ సంచలన కామెంట్స్

పోలీసుల విచారణకు హాజరైన ఐఏఎస్ అధికారిణి

అనంతరం ఎక్స్ లో సంచలన పోస్ట్



**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో పోలీసులు ఇచ్చిన నోటీసులపై ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ స్పందించారు. పోలీసులకు పూర్తిగా సహకరించానని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చానని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సృష్టించిన ఫొటోను స్మితా సబర్వాల్ ఎక్స్‌లో రీపోస్టు చేశారు. ఇందుకుగానూ వివరణ ఇవ్వాలని ఈ నెల 12న ఆమెకు గచ్చిబౌలి పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఎక్స్‌లో రీపోస్టు చేయడానికి గల కారణాలు, అలా ఎందుకు చేయాల్సి వచ్చిందో వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో మార్చి 31వ తేదీన 'హాయ్ హైదరాబాద్' పేరుతో ఉన్న ఎక్స్ హ్యాండిల్‌లో జిబ్లీ స్టైల్‌లో జేసీబీల ముందు నెమళ్లు, జింకలు ఉన్న ఏఐ ఫొటోకు సేవ్ హెచ్‌సీయూ, సేవ్ బయోడైవర్సిటీ, సేవ్ హైదరాబాద్ బయోడైవర్సిటీ హ్యాష్ ట్యాగ్‌లతో పోస్టు చేశారు. దీన్ని అదే రోజు స్మితా సబర్వాల్ రీపోస్టు చేశారు. దీనిపై పోలీసుల నోటీసులకు తాజాగా ఆమె స్పందించి వివరణ ఇచ్చానంటూనే ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు.

**చట్టం అందరికీ సమానమా లేక ఎంపిక చేసిన వారే టార్గెటా? :**

కంచ భూముల విషయంలో ఏఐ జనరేటెడ్ ఫొటోను తాను రీపోస్టు చేసినట్లే 2000 మంది కూడా చేశారని, వాళ్లందరిపైనా ఇలాంటి చర్యలే తీసుకుంటారా అని ప్రశ్నించారు. తనకు నోటీసులిచ్చినట్లే మిగతా వారిపైనా చర్యలుంటాయా స్పష్టత కావాలని కోరుతున్నట్లు ఆమె చెప్పుకొచ్చారు. చట్టం అందరికీ సమానమా? లేక ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా అంటూ ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు.

## ధాన్యం దిగుబడిలో రికార్డు సృష్టించిన తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)
శనివారం ఎర్రమంజిల్ లోని పౌర సరఫరాల శాఖా కేంద్ర కార్యాలయం నుండి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పౌర సరఫరాల శాఖా ముఖ్య కార్యదర్శి డి.ఎస్. చౌహాన్, వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖా జాయింట్ కమిషనర్ ప్రియాంకా ఏలే, డైరెక్టర్ ప్రసాద్ తదితరులతో కలసి జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆదిలాబాద్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు అంశం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఆయా జిల్లాల 'కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా రబీ సీజన్ లో రైతాంగం సాగు చేసిన 57 లక్షల ఎకరాలలో 127.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నామన్నారు. 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసుకుందని ఆయన వెల్లడించారు. ఈ సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్ లు కలిపి 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని ఇది తెలంగాణాలో మాత్రమే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు యావత్ భారతదేశంలోనే అరుదైన రికార్డ్ నమోదు చేసుకుందన్నారు. ఖరీఫ్ సీజన్ లో 66.7 లక్షల ఎకరాల్లో సాగు ద్వారా 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి కాగా ప్రస్తుత రబీ సీజన్ లో 57 లక్షల ఎకరాల్లో సాగు ద్వారా 127.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి లోటు పాట్లు లేకుండా ఆయా జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆయన సూచించారు. ఖరీఫ్ సీజన్ లో రికార్డ్ స్థాయిలో పండిన పంటను కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు,మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు సమర్థవంతంగా వ్యహరించారని ఆయన ప్రశంసించారు. ధాన్యం కొనుగోళ్లు సున్నితమైన అంశమని అధికారులు అప్రమత్తంగా ఉంటూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతాంగాన్ని చైతన్యపరచాలన్నారు. ఏప్రిల్ రెండో వారం పూర్తయ్యే నాటికి 8.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరగా ఇప్పటికే 5.77 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ఇందులో సన్నరకాలు 3.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉండగా 1.98 లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డు రకాలనీ ఆయన వివరించారు. సన్నాలు పండించిన రైతాంగానికి బోనస్ లు ఎప్పటికప్పుడు వారి వారి ఖాతాలలో జమ చేస్తున్నామన్నారు. ఇప్పటికి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద 2.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం చేరి ఉందన్నారు. ధాన్యం కొనుగోలుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 8,329 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి నిర్ణయం తీసుకోగా ఇప్పటికే 7,337 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. సుమారు 88 శాతానికి పైబడి దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాగా ఇవి పీఏసీఎస్, ఐకేపీ గ్రూపుల ఆధ్వర్యంలో నడుస్తున్నాయన్నారు. నిజామాబాద్, కామారెడ్డి, సిద్దిపేట, నల్లగొండ జిల్లాలో పూర్తి స్థాయిలో దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా మిగిలిన జిల్లాలో వరి కోతలను దృష్టిలో పెట్టుకుని ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారుఆయా దాన్యం కొనుగోలు కేంద్రాలకు గ్రేయిన్ కాలిపర్స్, ఎలక్ట్రానిక్ తూకపు మిషన్లు, మాయిశ్చర్ మీటర్లతో పాటు టార్పాలిన్లు,క్లినర్లు, హస్క్ రిమూవర్ వంటి యంత్రాలను తరలించినట్లు ఆయన వెల్లడించారు. మొత్తం 17.5 కోట్ల గన్ని బ్యాగులు అవసరం ఉండగా 9.45 కోట్లు కొత్తవి, 8.05 కోట్లు పాతవి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం 9.23 కోట్ల గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 66.65 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం కలిగిన గోదాములు ఉండగా అందులో 25 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ చేసేందుకు అవకాశం ఉందని మిగిలిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు చెందిన గోదాములతో పాటు ప్రైవేట్ గోదాములలో ధాన్యాన్ని నిలువ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.




రాష్ట్రంలో ముందెన్నడూ లేని రీతిలో సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇస్తుండడంతో లబ్దిపొందేందుకు సరిహద్దు రాష్ట్రల నుండి అక్రమంగా తరలించే అవకాశాలు ఉన్నాయని, ఆ ప్రయత్నాలను నిర్ద్వంద్వంగా అడ్డుకుంటామని తెలంగాణ ప్రభుత్వం అందించే బోనస్ తెలంగాణా రైతాంగానికే చేరాలని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో అనధికార రవాణా వ్యవస్థను అడ్డుకునేందుకు సరిహద్దు చెక్ పోస్టులలో సీసీ కెమెరాలతో గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ధాన్యం కొనుగోలులో బ్యాంక్ గ్యారెంటీలతో పాటు ప్రభుత్వం నుండి ఒప్పందం కలిగిన మిల్లర్లను మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. అదే విధంగా సన్నాలను గుర్తించేందుకు వీలుగా కేర్నల్ మెట్రిక్, మైక్రో మీటర్లలతో ఫీల్డ్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్న సన్న బియ్యం పంపిణీలో 25 శాతం నూకలు ఉండడం భారత ఆహార సంస్థ నిబంధనలలో భాగమే అన్నారు. ఈ విషయంలో విపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారం పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన ఉద్బోధించారు. పిలిప్పీన్స్ తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఇప్పటికే లక్ష మెట్రిక్ టన్నుల దాన్యం ఎగుమతి చేయాలని నిర్ణయించామన్నారు. ఇప్పటికే మొదటి దశలో 12,500 మెట్రిక్ టన్నులు పంపించగా రెండో దశలో పంపిణీకి రంగం సిద్ధమైందన్నారు.

సుప్రీంకోర్టు చట్టాలు చేస్తే పార్లమెంటు భవనాన్ని

## మూసివేయాల్సిందే

**బీజేపీ ఎంపీ తీవ్ర వ్యాఖ్యలు**

వక్ఫ్ సవరణ చట్టం, బిల్లులపై రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువుపై అభ్యంతరం

**మహా:** వక్ఫ్ సవరణ చట్టం2025 బిల్లులపై రాష్ట్రపతికి గడువు విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే స్పందించారు. సుప్రీంకోర్టే చట్టాలు చేసేట్టయితే, ఇక పార్లమెంటు భవనాన్ని మూసేసుకోవాల్సి ఉంటుందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన తన 'ఎక్స్' ఖాతాలో ఈ విషయాన్ని రాసుకొచ్చారు. రాష్ట్రపతికి గడవు నిర్దేశించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం సరికాదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఇదివరకే అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై బీజేపీ నేతల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులకు సమ్మతి తెలపడానికి రాష్ట్రపతికి, గవర్నర్లకు మూడు నెలల గడువు విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. గవర్నర్ పంపిన బిల్లులను రాష్ట్రపతి ఎటూ తేల్చకపోతే అప్పుడు రాష్ట్రాలు నేరుగా తమను ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ పరిణామాలపై బీజేపీ స్పందించింది.

## కాంగ్రెస్ పార్టీ అణుబాంబులాంటిది

మాజీ మంత్రి మల్లారెడ్డి

జపాన్ సైనికుల మాదిరి మనం పోరాడాలని పిలుపు

**హైదరాబాద్, మహా:** బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి మరోసారి వార్తల్లో నిలిచారు. కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అణుబాంబులాంటిదని... దాని దృష్టి బీఆర్ఎస్ పై పడిందని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీని మటాష్ చేయాల్సిందేనని చెప్పారు. కేటీఆర్ అధ్యక్షతన ఈరోజు కీలక సమావేశం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మల్లారెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలన దారుణంగా ఉందని, ఆ పార్టీని మటాష్ చేయాల్సిందేనని మల్లారెడ్డి చెప్పారు. అణుబాంబులాంటి కాంగ్రెస్ పై జపాన్ సైనికుల మాదిరి మనం పోరాటం చేయాలని అన్నారు. అప్పుడే గులాబీ పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. పార్టీ కోసం ఇప్పుడు ఎవరైతే కష్టపడతారో భవిష్యత్తులో వారికే పదవులు వస్తాయని తెలిపారు. ఈ సమావేశానికి వచ్చిన నేతలు భవిష్యత్తులో ఎంపీలు, మంత్రులు కావచ్చని ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు.

# 22న ఇంటర్ ఫలితాలు

## మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలు ఒకేసారి విడుదల చేయనున్న రాష్ట్ర ప్రభుత్వం

**మహా:** ఇంటర్ ఫలితాల కోసం వేచి చూస్తున్న విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం బిగ్ అప్డేట్ ఇచ్చింది. ఈ నెల 22న ఫలితాల విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ ఫలితాలను ప్రకటించనున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ సెకండ్ ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నారు. నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో 22న ఉదయం 11 గంటలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఫలితాలను విడుదల చేస్తారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య సహా అధికారులు పాల్గొననున్నారు. ఇంటర్ ఫలితాలు నేరుగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్సైట్ tsbie.cgg.gov.in లేదా results.cgg.gov.in లో అందుబాటులో ఉంటాయి. కాగా, మార్చి 5వ తేదీ నుంచి 1532 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలను నిర్వహించారు. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు 9, 96,971 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరంతా రిజల్ట్స్ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మార్చి 18 నుంచే స్పాట్ వాల్యుయేషన్ ను 19 కేంద్రాల్లో ప్రారంభించిన ఇంటర్ బోర్డు అనుకున్న సమయానికే ఫలితాలు ఇచ్చేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. తొలిసారిగా రాండమ్ రీవాల్యుయేషన్ సైతం నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఇంటర్మీడియట్ బోర్డ్ జాగ్రత్తలు తీసుకుంది. దీంతో రెండు దశల్లో పరిశీలన చేసిన తర్వాతే ఫలితాల వెల్లడికి ఇంటర్ బోర్డు సిద్ధమైంది. సిజిజి ఆమోద ముద్రలతో ప్రభుత్వం అనుమతి తీసుకొని ఈనెల 22న ఫలితాలు వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు. ఫలితాల వెల్లడి తర్వాత రీకౌంటింగ్, రీవాల్యుయేషన్‌కు సైతం అవకాశం ఇవ్వనున్నారు.

# బీజేపీకి కట్టు బానిసలా పని చేస్తున్న కేటీఆర్

## హెచ్ సీయూపై రెండు పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయి

### సంఖ్యా బలం లేకున్నా బీఆర్ఎస్ అండతోనే బీజేపీ పోటీ చేస్తోంది

### టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**మహా :** దొంగల ముఠాలా రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకున్న బీఆర్ఎస్ నేతలు అవినీతి కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీతో లోపాయికారీ ఒప్పందం పెట్టుకున్నారని టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. పదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకోవడమే లక్ష్యంగా పని చేసిన బీఆర్ఎస్ నేతలు తమ అక్రమాలపై కేంద్రం చర్యలు తీసుకోకుండా నరేంద్ర మోడీకి దాసోహమయ్యారని మండిపడ్డారు. మీ బలహీనతలను ఆసరాగా తీసుకున్న బీజేపీ రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన వాటాలను, నిధులను ఇవ్వకుండా అన్యాయం చేస్తుందని విరుచుకుపడ్డారు. సొంత ప్రయోజనాలకే పెద్ద పీట వేసిన మీరు బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడంతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని, పదేళ్లలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రవేశ పెట్టిన బిల్లులకు మద్దతు ఇచ్చింది మీరు కాదా కేటీఆర్ అని ఆయన ఆయన ధ్వజమెత్తారు. పదేళ్లలో మోడీ తీసుకున్న అనాలోచన నిర్ణయాలన్నింటికీ మద్దతిచ్చిన మీరు ఇప్పుడు కాంగ్రెస్‌ను ప్రశ్నించడం హాస్యాస్పదమని, కవితని లిక్కర్ స్కాం నుంచి కాపాడడానికి బీజేపీ కి ఊడిగం చేసిది నిజం కాదా? అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ కి కట్టు బానిసలా కేటీఆర్ పని చేస్తున్నారని, బీజేపీపై బీఆర్ఎస్ ప్రేమతోనే హెచ్ సీయూపై రెండు పార్టీ నేతల దుష్ప్రచారమన్నారు. సంఖ్యా బలం లేని బీజేపీ మీ పార్టీ అండ చూసుకొని పోటీ చేస్తుందన్నారు. పదిహేను నెలల స్వల్ప కాలంలో రికార్డు స్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యోగాలివ్వడం, రైతు, మహిళా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం, బీసీలకు 42 రిజర్వేషన్లు ఇవ్వడం, ఎస్సీ వర్గీకరణ చేయడం, పేదలకు సన్న బియ్యం అందించడం వంటి గొప్ప పనులను రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం మీ అజ్ఞానానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.

# ముర్కరాజ్ గుట్టపై... మావోయిస్టుల బంకర్

## బంకర్ లో దాచిన సామాన్లు స్వాధీనం

### రహస్య స్థావరాలను ధ్వంసం చేసిన కోబ్రా



**చర్ల, మహా ;** మావోయిస్టులు ఛత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లాలోని పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముర్కరాజు కొండలపై కాంక్రీట్ ఆర్ సీ సీ స్లా బులతో నిర్మించిన బంకర్ ను కోబ్రా 208 భద్రతా బలగాలు గుర్తించాయి. బంకర్ లో మావోయిస్టులు దాచి ఉంచి న ఆరు సోలార్ ప్లే ట్లు, ఆరు జర్కిన్ లు, రెండు యూనిఫార్మ్ లు, రెండు సీలింగ్ ఫ్యాన్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే కొండలపై ఉన్న పన్నెండు మావోయిస్టుల డంప్ రహస్య స్థావరాలను కనుగొని ధ్వంసం చేశారు. గతంలో కూడా కోమటిపల్లి, తుమ్రేల్ అడవుల నుండి మావోయిస్టులకు చెందిన ఆయుధాల తయారీ పనిముట్లు, పేలుడు పదార్థాలు మొదలైన వాటి డంప్ ను స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టు బెటాలియన్ కోర్ ప్రాంతంలో భద్రతా బలగాలు నిత్యం జల్లెడ పడుతున్నాయి.

# ఉద్యోగమిస్తారా... దూకి చావ మంటారా

## బంజారాహిల్స్ లో యువతి హల్‌చల్

### ఆసుపత్రి బిల్డింగ్ పైనుంచి దూకేస్తానంటూ హంగామా

### మూడు గంటల పాటు ట్రాఫిక్ జాం

**మహా :** బంజారాహిల్స్ లో ఓ యువతి హల్ చల్ చేసింది. సిటీ సెంటర్ మాల్ పక్కనే ఉన్న ఏఐజి ఆసుపత్రి భవనం పైకి ఎక్కిన ఓ యువతి దూకుతానంటూ బెదిరించింది. గమనించిన ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆసుపత్రి వద్దకు చేరుకున్న పోలీసులు ఆ యువతిని కిందకు దించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసి సక్సెస్ అయ్యారు. పోలీసుల వివరాల ప్రకారం ఏఐజీ ఆసుపత్రి బిల్డింగ్‌లో శివలీల అనే యువతి కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తుంది. ఇటీవలే శివలీలను యాజమాన్యం ఉద్యోగంలోంచి తీసేసింది. సడన్‌గా ఆమెను విధుల్లోంచి తొలగించడంతో తట్టుకోలేక ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. యువతి భవనం నుంచి దూకేస్తానని బెదరించడం, ఆత్మహత్యకు పాల్పడొద్దంటూ పోలీసులు, ఆస్పత్రి సిబ్బంది కోరడం, యువతిని చూసేందుకు భారీగా జనం చేరడంతో ట్రాఫిక్ జామ్ అయింది. నాగార్జున సర్కిల్ నుంచి బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 వరకు ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు ఆ యువతిని కిందకు దించే ప్రయత్నంలో యువతితో ఫోన్ లో మాట్లాడారు. ఎలాంటి సమస్య ఉన్నా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని కిందకు దిగిరావాలని కోరారు. సుమారు రెండున్నర గంటలపాటు అందరినీ ముప్పుతిప్పలు పెట్టిన శివలీల ఎట్టకేలకు పోలీసుల హామీతో కిందకు దిగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# 7 కాలనీలకు దారి చూపిన హైడ్రా

## రోడ్డు ఆక్రమణలు తొలగడంతో స్థానికుల హర్షం

### మిఠాయిలు పంచుకుని సంబరాలు

**మహా :** రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ గ్రామంలోని శ్రీ రంగాపురం కాలనీలో రహదారులపై అడ్డంగా కట్టిన ప్రహరీని హైడ్రా శనివారం తొలగించింది. ఈ లే ఔట్‌లోని కొన్ని ప్లాట్లను కబ్జా చేయడమే కాకుండా 45 అడుగుల విస్తీర్ణంలో ఉన్న ప్రధాన రహదారిపై ప్రహరీ నిర్మించడంతో శ్రీరంగాపురం కాలనీతో పాటు మరో 6 కాలనీలకు దారి లేకుండా పోయిందని స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. సాగర్ హైవేను కలిపే 45 ఫీట్ల రోడ్డుకు తోడు 25 ఫీట్ల వెడల్పు రోడ్డును కూడా కబ్జా చేశారంటూ గోవింద్ దాస్ అనే వ్యక్తిపై హైడ్రాకు ఫిర్యాదులందాయి. స్థానికంగా ఉన్న వివిధ శాఖల అధికారులను మేనేజ్ చేసుకుంటూ కోర్టు ఉత్తర్వులను కూడా లెక్క చేయకుండా ఆక్రమణలకు పాల్పడుతున్నారని పలువురు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తర్వాత శనివారం రహదారులపై ఉన్న ఆటంకాలను హైడ్రా తొలగించింది. యాపిల్ ఎవెన్యూ, శ్రీరంగాపురం, సాయినాథ్‌కాలనీ, సుందరయ్య కాలనీ, శ్రీ శ్రీనివాస కాలనీ, ఇందిరమ్మ కాలనీ 1, ఇందిరమ్మ కాలనీ 2కు మార్గం ఏర్పడిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, హైడ్రాకు దన్యవాదాలు తెలిపారు. హైడ్రా చర్యలతో హర్షం వ్యక్తం చేసిన కాలనీ వాసులు పలువురు మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.

# మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కు షాక్

## ఉప్పల్ స్టేడియంలో పేరు తొలగింపు.. అంబుడ్స్ మన్ ఆదేశం

**మహా :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ) మరోసారి వార్తల్లో నిలిచింది. ఉప్పల్ స్టేడియంలో నార్త్ స్టాండ్ కి ఉన్న టీమిండియా మాజీ కెప్టెన్ అజారుద్దీన్ పేరును తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు శనివారం హెచ్ సీఏకి అంబుడ్స్ మన్ జస్టిస్ ఈశ్వరయ్య ఆదేశించారు. లార్డ్స్ క్రికెట్ క్లబ్ చేసిన పిటిషన్ పై అంబుడ్స్ మన్ విచారణ నేపథ్యంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. అజారుద్దీన్ హెచ్ సీఏ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తన పేరు పెట్టుకోవాలని అజార్ ఏకపక్ష నిర్ణయం తీసుకున్నట్టు గుర్తించారు. ఇటీవలే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, సన్ రైజర్స్ యాజమాన్యాల మధ్య ఉచిత పాస్ ల కేటాయింపుపై వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది. పాత ఒప్పందం ప్రకారం ఉప్పల్ స్టేడియం సామర్థ్యంలో 10 శాతం కాంప్లీమెంటరీ పాస్ లను హెచ్ సీఏకి కేటాయించనున్నారు. ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్ లను విజయవంతంగా నిర్వహించేందుకు ఎస్ఆర్ హెచ్ కి పూర్తి సహకారం అందిస్తామని హెచ్ సీఏ హామీ ఇచ్చింది. ఇది జరిగిన రెండు వారాలకే మరోసారి కీలక నిర్ణయం తీసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# దటీజ్.. సీతక్క

## ధన్నూర్ ప్రజల దశాబ్దాల కల.. నెరవేర్చిన మంత్రి సీతక్క

### బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన.. ప్రజల హర్షా తిరేకాలు



**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం ధన్నూర్ గ్రామ ప్రజల చిరకాల కోరిక అయినా హై లెవల్ వంతెన నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క హాజరయ్యారు. 3 కోట్ల 30 లక్షల రూపాయల తో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులకు ఆమె శంఖుస్థాపన చేశారు. ఆనాడు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ధన్నూర్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం బ్రిడ్జి ఇస్తున్నామని సీతక్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదని ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందని అన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు ఉండవని జొన్న పంట కూడా ఎకరానికి 14 క్వింటాల్ల చొప్పున కొనుగోళ్లు చేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో ఖచ్చితంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి, బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# హైదరాబాద్ ఎమ్మెల్సీ మాదే

## ఖచ్చితంగా గెలిచి తీరుతాం

### బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు మాతో టచ్ లో ఉన్నారు

### కేంద్ర మంత్రి బండి సంజయ్

**మహా :** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఖచ్చితంగా గెలుస్తారని కేంద్ర మంత్రి బడి సంజయ్ ధీమా వ్యక్తం చేసారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు చెందిన కార్పొరేటర్లు పలువురు ఎంఐఎంను ఓడించేందుకు సిద్ధమయ్యారన్నారు. బీఆర్ఎస్ కు చెందిన పలువురు కార్పొరేటర్లు తమ పార్టీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు, ఎంఐఎం కు మద్దతిచ్చే విధంగా బీఆర్ఎస్ ఓటింగ్ కు దూరంగా ఉండాలన్న నిర్ణయాన్ని ఆ పార్టీ కార్పొరేటర్లు వ్యతిరేకిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి యోటు వేయాలని బీఆర్ఎస్ కార్పొరేటర్లపై ఆయా డివిజన్ ప్రజల నుంచి వత్తిడి పెరుగుతోందన్నారు. బీజేపీకి ఓటేస్తే రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో హిందువులు ఆ కార్పొరేటర్లను తిరిగి గెలిపిస్తారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

**దారుస్సలాంలో జరిగేది కాంగ్రెస్ స్పాన్సర్ మీటింగ్**

దారుస్సలాంలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా జరిగిన మీటింగ్ కాంగ్రెస్ స్పాన్సర్ చేసిందేనని సంజయ్ స్పష్టం చేసారు. రాష్ట్రంలో దాదాపు 77 వేల ఎకరాల వక్ఫ్ భూములున్నాయని, ఏటా 10 వేల కోచట్ల రూపాయల ఆదాయం వస్తుందని, ఈ ఆదాయం ద్వారా ఎంత మంది ముస్లింలకు మేలు చేశారన్న విషయాన్ని ముస్లం మత పెద్దలు ముస్లింలలోని పేదలకు చెప్పలేదన్నారు. రాష్ట్రంలో ఎంత వక్ఫ్ ఆస్తులున్నాయి, వాటి ద్వారా ఆదాయం ఎంత, ప్రస్తుతం ఆ భూములు ఎవరి స్వాధీనంలో ఉన్నాయన్న అంశాలపై అధికార కాంగ్రెస్ పార్టీ శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. కమ్యూనిస్టులు ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకమని, ఆ పార్టీలను ప్రజలు ఎప్పుడో చీ కొట్టారని సంజయ్ వ్యాఖ్యానించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ట్రిబుల్ తలాఖ్ బిల్లు తెచ్చినపుడు ప్రతిపక్షాలు ఇలాగే గోల చేశాయని సంజయ్ గుర్తు చేసారు. కొత్త సవరణ చట్టం ద్వారా వక్ఫ్ ఆస్తులకు భద్రత పెరుగుతుందన్న విషయం ఆ పార్టీలకు తెలుసని ఆయినా ఓట్ల కోసం మైనారిటీలను తప్పుదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు.

# ఓటింగ్‌కు బీఆర్ఎస్ దూరం

## ప్రకటించిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ వద్దు.. ఎంఐఎం వద్దు ఇరు పార్టీలకు సమదూరం పాటించాలని కేటీఆర్ ఆదేశించారు. ఈ 24వ తేదీన ఓటింగ్‌కు అందరూ దూరంగా ఉండాలని పార్టీ నేతలకు కేటీఆర్ స్పష్టం చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్ జీహెచ్ఎంసీ ఎమ్మెల్సీ ఎన్నికపై స్పష్టత ఇచ్చారు.

**బీఆర్ఎస్ గ్రాఫ్ పెరిగింది**

ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, చేవెళ్లకు త్వరలో ఉప ఎన్నికలు ఖాయమన్నారు. బీఆర్ఎస్ ఇరవై ఐదేళ్ల పండుగ తెలంగాణ ప్రజల ఇంటి పండుగ అని తెలిపారు. ఎన్టీఆర్ టీడీపీ తర్వాత ఇరవై ఐదేళ్ల పాటు పార్టీని నడిపింది కేసీఆర్ మాత్రమేనని ఉద్ఘాటించారు. టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఎదుర్కొని కేసీఆర్ పార్టీ పెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. కులబలం, ధనబలం లేకుండా కేసీఆర్ పార్టీని స్థాపించారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌కు హైదరాబాద్ నగరంలో గతంలో స్థలం ఇవ్వలేదని గుర్తుచేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీకి ఇస్తే నాటి ప్రభుత్వం ఆఫీసును ఖాళీ చేయించిందని ఆరోపించారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ సూపర్ హిట్ అయిందని ఉద్ఘాటించారు. హైదరాబాద్ బయట కాంగ్రెస్ చేతిలో ప్రజలు మోసపోయారని అన్నారు. రేవంత్ రెడ్డి తన అన్న ఇల్లును ఎందుకు కూలగొట్టరని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చారని అన్నారు. 17నెలల్లో బీఆర్ఎస్ గ్రాఫ్ పెరిగిందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుదేలయిందని అన్నారు. పథకాలకు పైసలు లేవని.. లక్షన్నర కోట్లు పెట్టి మూసీ కడతానని రేవంత్ రెడ్డి ఇప్పుడు అంటున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు.

**భూముల పేరుతో రేవంత్‌రెడ్డి అరాచకాలు..**

హైదరాబాద్‌లో హైడ్రా, మూసీ, సెంట్రల్ యూనివర్సిటీ భూముల పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి అరాచకాలు చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఈ సందర్భంగా సల్మాన్ ఖాన్ కృష్ణ జింకల కేసును ప్రస్తావిస్తూ ఒక్క జింకను చంపిన సల్మాన్ ఖాన్‌ను జైల్లో పెడితే.. మరి నాలుగు జింకలను చంపిన రేవంత్ రెడ్డిని ఏం చేయాలని కేటీఆర్ ప్రశ్నించారు. సందట్లో సడేమియాలా బీజేపీ నేతలు అధికారం కోసం ఆశ పడుతున్నారని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ తుఫాన్ ఖాయమని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వ తప్పులపై ఒక్క మాట కూడా మాట్లాడరని కేటీఆర్ నిలదీశారు. ఇద్దరు కేంద్రమంత్రులతో తెలంగాణకు ఎలాంటి ఉపయోగం లేదని విమర్శించారు. 17నెలల్లో తెలంగాణకు బీజేపీ చేసిన ఒక్క పైసా పని లేదని మండిపడ్డారు. పేరు చెప్పకుండా తాను ఒక బీజేపీ ఎంపీని అంటే గుమ్మడి కాయల దొంగల్లాగా అందరూ భుజాలు తడుముకుంటున్నారని ఎద్దేవా చేశారు.

# మజ్లిస్ గెలుపు కోసమే... ఓటింగ్ కు బీఆర్ఎస్ దూరం

## ఎంఐఎంను బీఆర్ఎస్ ను పాతరేస్తాం

### ఎమ్మెల్యే రాజాసింగ్ హెచ్చరిక



**మహా :** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మజ్లిస్ పార్టీని గెలిపించేందుకే బీఆర్ఎస్ ఓటింగ్‌కు దూరంగా ఉంటోందని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. భాగ్యనగరంలో మజ్లిస్ పార్టీని గెలిపిస్తే బీఆర్ఎస్ పార్టీని పాతరేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని, విప్ ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కేటీఆర్ ప్రకటనపై రాజాసింగ్ స్పందించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని ప్రకటించడంతో బీఆర్ఎస్ బండారం బట్టబయలు అయిందని రాజాసింగ్ అన్నారు. ఈ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీని గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్ర పన్నాయని ఆరోపించారు. ఈ మూడు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే వారి రాజకీయ భవిష్యత్తు ఖతమైనట్లే అని రాజాసింగ్ అన్నారు. ఓటింగ్‌లో పాల్గొనకపోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని ధిక్కరించినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు. కార్పొరేటర్లు అంతరాత్మ ప్రబోధానుసారం ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఓ చిన్నారి కథ విని..

## కన్నీళ్లు పెట్టుకున్న హరీష్ రావు

**సిద్దిపేట, మహా :** ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పట్నుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పట్నుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది.



ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు.

# సుప్రీంకోర్టు ఉత్తర్వులు

## తీవ్రంగా స్పందించిన బీజేపీ ఎంపీ

**మహా :** వక్ఫ్ సవరణ చట్టం 2025 బిల్లులపై, రాష్ట్రపతికి గడువు విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే స్పందించారు. సుప్రీంకోర్టే చట్టాలు చేసేట్టయితే, ఇక పార్లమెంటు భవనాన్ని మూసేసుకోవాల్సి ఉంటుందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన తన 'ఎక్స్' ఖాతాలో ఈ విషయాన్ని రాసుకొచ్చారు. రాష్ట్రపతికి గడువు నిర్దేశించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం సరికాదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఇది వరకే అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై బీజేపీ నేతల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులకు సమ్మతి తెలపడానికి రాష్ట్రపతికి, గవర్నర్లకు మూడు నెలల గడువు విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. గవర్నర్ పంపిన బిల్లులను రాష్ట్రపతి ఎటూ తేల్చకపోతే అప్పుడు రాష్ట్రాలు నేరుగా తమను ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

EDITORIAL సంపాదకీయం

# పథకాల గాడి



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

**తెలంగాణ ప్రభుత్వ పథకాలు గాడినపడుతున్నాయి. పథకాలు ప్రారంభించినా.. అమలులో తడబాట్ల కారణంగా ఎదురైన సమస్యల నుండి ప్రభుత్వం పాఠాలు నేర్చుకున్నట్లు కనబడుతోంది. సన్నబియ్యం పథకం, భూ భారతి రాష్ట్ర సర్కారుకు పాజిటివ్ ఇమేజ్ తీసుకొచ్చాయి. ఎస్సీవర్గీకరణ, బిసి బిల్లు తో పాటు ఉపాధి అవకాశాల మెరుగుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై ప్రజల్లో సానుకూలత కనబడుతోంది. పెద్ద నిర్ణయాలు తీసుకుంటూ.. కాంగ్రెస్ పార్టీ పెద్దగా పబ్లిసిటీ చేసుకోకున్నా, ప్రజల్లో మాత్రం సర్కారుపై నమ్మకం కలుగుతోంది. రజతోత్సవ సభ ద్వారా గులాబీదళపతి కేసీఆర్ మరోసారి బయటకు రానుండగా, లోక్ సభ ఎన్నికల తర్వాత ఇపుడు మళ్ళీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఓవైపు కాంగ్రెస్ ప్రగతివ్యూహం, బిఆర్ఎస్ రాజకీయతంత్రం, బిజెపి స్థానిక వ్యూహాలు తెలంగాణ రాజకీయాల్లో వేడి పుట్టిస్తున్నాయి.**

**- తాజా రాజకీయాలపై ఎఎన్ఎన్ సీఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్**

భూమికి ప్రజలకు విడదీయలేని సంబంధం ఉంది. తెలంగాణలో పోరాటాలన్నీ భూమి చుట్టూనే తిరిగాయి. తెలంగాణ అస్తిత్వపోరాటం వెనుక కూడా భూమే ప్రధాన కారణం. ఈ భూమిపై ప్రజల హక్కు చిక్కుల్లో పడితే పరిష్కరించే వ్యవస్థ లేకుండా పోయింది. ధరణి ఈ హక్కును ఎత్తుకుపోయింది. కోర్టులు తప్ప.. అధికారులకు అధికారాలే లేకుండా పోయాయి. ఇపుడు భూ భారతితో మళ్ళీ గ్రామంలోనే మండలంలోనే భూమి సమస్య పరిష్కరించుకునే వ్యవస్థ వచ్చింది. తాము అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో విసిరేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే అన్నంత పనీ చేశారు. ధరణి స్థానంలో ప్రారంభమైన భూభారతితో సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయన్న ఆశ ప్రజల్లో కలిగించారు. ప్రధానంగా పెండింగ్ లో ఉన్న 9లక్షల సాదాబైనామాల దరఖాస్తులకు మోక్షం లభించనుంది. 9లక్షల మందికి పైగా లబ్దిదారులకు భూమిపై హక్కు దక్కనుంది. ఇక సన్నబియ్యం పథకం ప్రతి ఇంట్లో సంతోషాన్ని నింపుతోంది. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత సన్నబియ్యం పథకం ప్రతి ఇంట్లో సందడి చేస్తోంది. సన్నబియ్యం ఇంట్లో సంతోషాన్ని నింపితే భూ భారతి భవిష్యత్తుపై భరోసా నిస్తోంది. ఆందోళన తగ్గిస్తోంది. ఈ రెండు పథకాలు కాంగ్రెస్ కు పాజిటివ్ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.

> ***జపాన్ పర్యటనలో తెలంగాణకు పెట్టుబడుల వరద పారుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచస్థాయి ఆర్థిక వాణిజ్య సదస్సులకు పట్టుదలగా హాజరవుతున్నారు. ఎడ్యుకేషన్ ఎంప్లాయ్ మెంటే నా బ్రాండ్ అని ప్రకటించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంప్లాయ్ మెంట్ తో పాటు ఎకానమీపై ఫోకస్ పెట్టారు. దావోస్ పర్యటనల ద్వారా 1.70లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు సాధించి రికార్డు నమోదు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఇపుడు జపాన్ లోనూ తన పట్టుదల చూపుతున్నారు.***



> తాము అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో విసిరేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే అన్నంత పనీ చేశారు. ధరణి స్థానంలో ప్రారంభమైన భూభారతితో సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయన్న ఆశ ప్రజల్లో కలిగించారు. ప్రధానంగా పెండింగ్ లో ఉన్న 9లక్షల సాదాబైనామాల దరఖాస్తులకు మోక్షం లభించనుంది. 9లక్షల మందికి పైగా లబ్దిదారులకు భూమిపై హక్కు దక్కనుంది. సన్నబియ్యం ఇంట్లో సంతోషాన్ని నింపితే భూ భారతి భవిష్యత్తుపై భరోసా నిస్తోంది. ఆందోళన తగ్గిస్తోంది. ఈ రెండు పథకాలు కాంగ్రెస్ కు పాజిటివ్ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.

జపాన్ పర్యటనలో తెలంగాణకు పెట్టుబడుల వరద పారుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచస్థాయి ఆర్థిక వాణిజ్య సదస్సులకు పట్టుదలగా హాజరవుతున్నారు. ఎడ్యుకేషన్ ఎంప్లాయ్ మెంటే నా బ్రాండ్ అని ప్రకటించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంప్లాయ్ మెంట్ తో పాటు ఎకానమీపై ఫోకస్ పెట్టారు. దావోస్ పర్యటనల ద్వారా 1.70లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు సాధించి రికార్డు నమోదు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఇపుడు జపాన్ లోనూ తన పట్టుదల చూపుతున్నారు. తాజా జపాన్ పర్యటన ద్వారా ఫ్యూచర్ సిటీలో కూడా కొత్త కంపెనీలు రానున్నాయి. తెలంగాణ దశదిశ వీటి ద్వారా మారబోతోంది. ఇప్పటికే ఉద్యోగ నియామకాల్లో ముఖ్యమంత్రి బలమైన ముద్ర వేశారు. ఎస్సీవర్గీకరణ పూర్తిచేసి దేశంలోనే తొట్టతొలి రాష్ట్రంగా ప్రశంసలందుకున్న తెలంగాణ వీటి ద్వారా ఉద్యోగాల భర్తీ చేయాలని కూడా డిసైడైంది. ఎస్సీవర్గీకరణ అమలుచేసిన తొలి ముఖ్యమంత్రి భారతదేశంలో రేవంత్ రెడ్డే. బిసి బిల్లును కూడా మాటలేకుండా.. బిసి బిల్లుకు సంబంధించి ఒక రాష్ట్రం ఏం చేయగలదో అన్నీ పూర్తిచేసి బిల్లును కేంద్రానికి పంపారు. ప్రతీ నిర్ణయం అమలులో స్పష్టత, చిత్తశుద్ధిని తెలంగాణ ప్రభుత్వం కనబరుస్తున్నదన్న భావన కాలం చెబుతోంది. ముఖ్యమంత్రి ఉన్నది ఉన్నట్లు చెప్పడం వల్ల కొన్నిసార్లు సమస్యలొచ్చి ప్రభుత్వమే ఇబ్బందిపడుతోంది. అయినా ఆయన ముక్కుసూటిగానే ముందుకు వెళుతున్నారు. నేను ఉన్నది ఉన్నట్లు చెబుతా. నిర్విరామంగా పనిచేస్తా. ఏదైనా నిర్ణయించేది ప్రజలే అన్న భావనలో సీఎం ముందుకు సాగుతున్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభపై చాలా ఆశలు పెట్టుకుంది. భారీ సభలు పెట్టడంలో అటు కేసీఆర్, ఇటు రేవంత్ లది సపరేట్ స్టైల్. వరంగల్ లో కేసీఆర్ పది లక్షలమందితో అనేక సభలు నిర్వహించారు. ఈ సభలతోనే టీఆర్ఎస్ ను పటిష్టం చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ నిర్వహిస్తున్న తొలి సభ ఇదే. ఈనెల 27న వరంగల్ లో బీఆర్ఎస్ సభ నిర్వహిస్తుండగా, వరంగల్ జిల్లాలోనే నేతల మధ్య సమన్వయం లేదు. మునుపటి ఉత్సాహం ఆ ఉమ్మడి జిల్లాలోనే కనబడకపోవడంతో ఇపుడు అధినేతే స్వయంగా రంగంలోకి దిగారు. ప్రతిరోజూ సమీక్షలు జరపాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో ఒక్క పిలుపుతో.. ఒక్క నిర్ణయంతో లక్షలాది మంది పాల్గొనే సభలను నిర్వహించిన కేసీఆర్ ఇపుడు స్వయంగా రంగంలోకి దిగి పదికి పైగా సమీక్షలు చేయడం పరిస్థితికి అద్దం పడుతోంది. ఎంఐఎం ఏకపక్షంగా గెలిచే ఎమ్మెల్సీ స్థానంలో పోటీచేయడం ద్వారా బిజెపి హైదరాబాద్ ఎమ్మెల్సీ ఏకగ్రీవాన్ని నిలువరించింది. బిజెపిలో కొందరు సీనియర్లను బయటకు పంపితే తప్ప పార్టీ బాగుపడదంటూ హైదరాబాద్ సిటీ ఎమ్మెల్యే రాజాసింగ్ ముక్కుసూటిగానే తరచూ స్టేట్ మెంట్లు ఇస్తున్నారు. హైదరాబాద్ ఎమ్మెల్సీలో పోటీకి దూరంగా ఉంటున్నట్లు బిఆర్ఎస్ ప్రకటించింది.

బిజెపిని ఓడించేవారికి కాంగ్రెస్ మద్దతు ఇచ్చే అవకాశముంది. సన్నబియ్యం, భూ భారతి, ఎస్సీవర్గీకరణ, బిసి బిల్లు వంటి అంశాలన్నీ పట్టాలెక్కుతున్న నేపథ్యంలో స్థానిక ఎన్నికలపై సర్కారు ఫోకస్ పెడుతోంది. బిసిలకు 42శాతం సీట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ప్రకటించగా, జూన్ ఆఖర్లో స్థానిక ఎన్నికలకు వెళ్ళేందుకు సన్నాహాలు చేసుకుంటోంది. ఆగస్టు కల్లా స్థానిక ఎన్నికలు పూర్తిచేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. సోషల్ మీడియాలో దుష్ప్రచారంపై సీరియస్ అయిన ప్రభుత్వం కంట్రోల్ చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో పలువురిపై కేసులు, గ్రామస్థాయి నుండి నిఘా పెరిగినట్లు కనబడుతోంది. నేషనల్ హెరాల్డ్ కేసులో 12 ఏళ్ళ తర్వాత సోనియా, రాహుల్ గాంధీలపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేశారు. బిహార్ ఎన్నికల్లో ప్రయోజనం పొందడమే దీని నేపథ్యమన్న చర్చ జాతీయమీడియాలో జరుగుతోంది. ఈ కేసులతో బిహార్ లో బిజెపి రాజకీయ ప్రయోజనం తీసుకుంటుందా? కాంగ్రెస్ కూటమికి మేలు చేస్తుందా? అన్నది ఈ ఏడాది చివర్లో తెలుస్తుంది.

> **ఎస్సీవర్గీకరణ అమలుచేసిన తొలి ముఖ్యమంత్రి భారతదేశంలో రేవంత్ రెడ్డే. బిసి బిల్లును కూడా మాటలేకుండా.. బిసి బిల్లుకు సంబంధించి ఒక రాష్ట్రం ఏం చేయగలదో అన్నీ పూర్తిచేసి బిల్లును కేంద్రానికి పంపారు. ప్రతీ నిర్ణయం అమలులో స్పష్టత, చిత్తశుద్ధిని తెలంగాణ ప్రభుత్వం కనబరుస్తున్నదన్న భావన ప్రజలలో వ్యక్తమవుతోంది.**

> **గతంలో ఒక్క పిలుపుతో.. ఒక్క నిర్ణయంతో లక్షలాది మంది పాల్గొనే సభలను కనుసైగతో నిర్వహించిన కేసీఆర్ ఇపుడు వరంగల్ సభ కోసం స్వయంగా రంగంలోకి దిగి పదికి పైగా సమీక్షలు చేయడం పరిస్థితికి అద్దం పడుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీ ఎదుర్కొంటున్న ఇబ్బందులకు, అధికారం కోల్పోయాక నాయకులు చేస్తున్న సహాయనిరాకరణకు ఈ పరిణామాలు అద్దం పడుతున్నాయి.**

# భవిష్యత్ భారతీయ వినోదం:అనిల్ కపూర్

భారతదేశం అనంత సృజనాత్మకత, హద్దుల్లేని అభిరుచులు, సాటిలేని చాతుర్యానికి నిలయమని నేను ఎప్పుడూ నమ్ముతాను. మనకు ఇప్పటి మాదిరి భారీ పెట్టుబడులు, ఫ్యాన్సీ స్టూడియోలు రావడానికి చాలా కాలం ముందు... కష్టించి పనిచేసేవాళ్ళం. వనరులు కూడా చాలా పరిమితంగా ఉండేవి. మిస్టర్ ఇండియా వంటి దిగ్గజ చిత్రాలు ఆవిధంగా ప్రాణం పోసుకున్నవే. తెలివితేటలు, చిన్నపాటి ఆలోచనలే ఆ చిత్రానికి జీవాన్నిచ్చాయని నా మిత్రుడు శేఖర్ కపూర్ కథలుకథలుగా చెప్పొచ్చు. అక్కడ డబ్బు ఒక్కటే కాదు.. పూర్తిగా బుర్రకు పదునుపెట్టి మనసు లోతుల్లోంచి తవ్వి తీస్తేనే అది సాధ్యమయ్యింది. కానీ కాలం మారింది. ప్రేక్షకులు మారారు. నేడు వినోదమనేది ఇకపై సినిమా హాళ్ళో, టెలివిజన్ తెరలకో పరిమితమయ్యే అంశం కాదు. ఇది వర్చువల్ ప్రపంచాలు, కృత్రిమ మేధతో కూడిన అవతార్ లు, అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్, విభిన్న అనుభూతులకు నిలయంగా మారింది. భారత్ తన తదుపరి మిస్టర్ ఇండియా కేవలం భారతీయులను ఆకట్టుకోవడమే కాక, ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించాలని కోరుకుంటే, మనం మన సృష్టికర్తల (క్రియేటర్ల)ను కేవలం ఆలోచనలకే పరిమితం కానివ్వకుండా వారికి వనరులు, దిశ, మార్గదర్శకత్వం, తగిన వేదికలను అందించాలి. అందుకోసం ప్రభుత్వం సిద్ధం చేస్తున్న వేదికే వేవ్స్. ఈ వేవ్స్ అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు... ఇది మొత్తం మీడియా వినోద రంగాల వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి రూపొందించిన ఒక ఉద్యమం అని చెప్పొచ్చు.

గొప్ప సినిమాలు తీయడమో, గేమ్ లు తయారుచేయడమో, వర్చువల్ అనుభవాలో లేదంటే సంగీతంపై దృష్టి పెట్టడమో ఇకపై బాలీవుడ్ పని మాత్రమే కాదు.. దీనికి బలమైన పోస్ట్‌ప్రొడక్షన్ వ్యవస్థ, ప్రపంచ స్థాయి వీఎఫ్ఎక్స్ స్టూడియోలు, అవధులు లేని వ్యాపార వాతావరణాలు, అత్యాధునిక యానిమేషన్ సంస్థలు అన్నింటికి మించి పెట్టుబడిదారులు, మార్గదర్శకుల సహకారం అవసరమవుతాయి. మన దేశంలో అద్భుతమైన సృష్టికర్తలు (క్రియేటర్లు) ఉన్నారు. కానీ వారిని సరైన వేదికకు చేర్చే మార్గమే లేదు. ఇదుగో... ఇప్పుడు వేవ్స్ రూపంలో ఆ మార్గం ముందుకొచ్చింది. ఈ మెగా మీడియా, వినోద సదస్సు వెనుక ఉన్న గొప్ప ఆలోచన మరెవరిదో కాదు.. గౌరవనీయ ప్రధాన మంత్రి మోదీజీదే. ఈ ఆలోచనలకు దేశంలోని దాదాపు ప్రధాన పారిశ్రామిక సంఘాలన్నీ (ఫిక్కీ, ఐడీజీఎస్, సీఐఐ, ఐసీఏ మొదలైనవి) గట్టి సహకారాన్ని అందించాయి. ఈ కార్యక్రమం రూపకల్పన, నిర్వహణలు చలనచిత్ర వినోద ప్రపంచానికి చెందిన ప్రముఖులతో కూడిన సలహా మండలి రూపొందిస్తోంది. ఆ మండలి లో నేనూ ఒకడినని చెప్పడానికి ఎంతో గర్వపడుతున్నాను!

వేవ్స్ లో అత్యంత ఆసక్తి కలిగించే వాటిలో వేవేక్స్ ఒకటి. వినోదం, మాధ్యమాలలో సాహసోపేతమైన ఆలోచనలను పెంపొందించే స్టార్టప్ యాక్సిలరేటర్ ఇది. సృజనాత్మకత, ఆవిష్కరణలు, పెట్టుబడులు... ఇలా అన్నిటిని ఒకే వేదికపైకి తెస్తుంది. ఇక్కడ, యువ సృష్టికర్తలు, సాంకేతిక నిపుణులు, స్వాప్నికులు అగ్ర పెట్టుబడిదారుల నుంచి నిధులు రాబట్టుకోవడమే కాకుండా, పరిశ్రమ దిగ్గజాల మార్గదర్శకత్వం పొందవచ్చు. తమను తాము రుజువు చేసుకోవచ్చు. మే 1 నుంచి 4వ తేదీ వరకు ముంబయిలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో వేవ్స్ సదస్సు జరగనుంది. మే 2, 3 తేదీలలో అంకుర సంస్థలు తమ ఆవిష్కరణలను పరిశ్రమలోని మేధో వర్గానికి, పెట్టుబడిదారులకు వెల్లడిస్తాయి. వారిలో ఉత్తమమైన వారికి ప్రతిష్టాత్మక సోనీ షార్క్ ట్యాంక్ ఇండియాలోకి నేరుగా ప్రవేశించే అవకాశం కూడా ఉంటుంది. ఇది డబుల్ జాక్పాట్ కాకపోతే మరేమిటి.. చెప్పండి?

ఈ వేదిక నుంచి వెలువడే ఆలోచనలు ఒక్క ఉత్కంఠ కలిగించేవి మాత్రమే కాదు సుమా! మీరు డిజిటల్ యుద్ధభూమిలోకి అడుగు పెట్టి మొగాంబో క్షిపణులను ఆపగలిగే వర్చువల్ రియాలిటీ అనుకరణలు, మెరిసే లైట్లు, రంగురంగుల బటన్లతో కూడిన మాంత్రిక విద్యా గాడ్జెట్లు, నా శైలిలో మాట్లాడగలిగే కృత్రిమ మేధ ఆధారితనడిచే అవతారాలు (అవును, ఊహించుకోండి!), డ్రోన్‌షాట్ వర్చువల్ టూరిజం అనుభవాలు, హోరెత్తించే సంగీత సమరాలు , సత్య ధ్రువీకరణ సాధనాలు, పైరసీ బస్టర్లు.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు ఉండబోతున్నాయి. ఇవన్నీ భారత వినోద పరిశ్రమలో సృజనాత్మకత, పెట్టుబడులకు కొత్త సరిహద్దులను తెరిచి వేవ్స్, వేవేక్స్ కింద ప్రదర్శితమవుతాయి.

శంతను నారాయణ్, సత్య నాదెళ్ల, అదార్ పూనావాలా, కిరణ్ మజుందార్‌షా వంటి అంతర్జాతీయ నాయకులతోను, ఓపెన్ఏఐ, యూట్యూబ్, మైక్రోసాఫ్ట్, గూగుల్ నిపుణులతోను నేరుగా సంభాషించే అవకాశం ఈ అంకుర సంస్థలకు కలగడం నాకు మరింత ఉత్సాహాన్నిస్తోంది. గొప్ప గొప్ప ఉత్పత్తులు ఎలా పుట్టుకొచ్చాయో దిగ్గజాల నుంచి తెలుసుకోవడం కంటే మించింది మరోటి ఉండదు. వేవ్స్, వేవేక్స్ వంటి కార్యక్రమాలతో భారత క్రియేటర్లు (సృష్టికర్తలు) ప్రపంచాన్ని వినోదంలో ముంచెత్తడమే కాదు.. దాన్ని పునర్నిర్వచిస్తారనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు. కాబట్టి తెలివైన బుర్రలు, మంచి ఆలోచనా దృక్పథం కలిగిన వాళ్లందరికీ: మీకు ఏదైనా ఒక కల ఉంటే, ఇదే మీ వేదిక. మే 21వ తేదీకి ముందే మీ అంకుర సంస్థను wavex.wavesbazaar.com లో నమోదు చేసుకోండి.

**- అనిల్ కుమార్**



**రచనలకు ఆహ్వానం**
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
7436939999

# సోనియా గాంధీ,రాహుల్ గాంధీ రాజ్యాంగానికి అతీతులేమీ కాదు

**అద్దంకి దయాకర్,అంజన్ కుమార్ పై మీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన చింతల రాఘవేందర్ ముదిరాజ్**



**బాలాపూర్, మహా:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై MLC అద్దంకి దయాకర్,మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన రంగారెడ్డి జిల్లా బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ చింతల రాఘవేందర్. సోనియాగాంధీ,రాహుల్ గాంధీ తప్పు చేయకుంటే ఈడి విచారణకు హాజరు కాకుండా ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని తగిన బుద్ధి చెబుతామని చింతల రాఘవేందర్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక ప్రజలను డైవర్ట్ చేయడానికి ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సోనియాగాంధీ,రాహుల్ గాంధీ రాజ్యాంగానికి అతిధులు ఏమి కాదని విచారణకు హాజరై తమ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. వెంటనే ఎఫ్ఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపాలిటీ బీజేవైఎం ప్రెసిడెంట్ ప్రదీప్,మీర్ పేట్ బీజెపి ప్రెసిడెంట్ ముఖేష్ ముదిరాజ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ కరుణానిధి,స్టేట్ ఆఫీస్ హైందవి దేవి రెడ్డి,కిసాన్ మోర్చా మీర్ పేట్ మున్సిపాలిటీ ప్రెసిడెంట్ గోలి శ్రీనివాస్ రెడ్డి,విక్కి సాగర్, కసిరెడ్డి వెంకటరెడ్డి,బీజేవైఎం నాయకులు పవన్ కృష్ణ రాఘవేందర్ గౌడ్,మనిష్ ముదిరాజ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## మాది పోరుగల్లు గడ్డ.. పోరాడి సాధించుకుంటాం

- మేం పోరాడేది మా హక్కుల కోసమే
- జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం



**వరంగల్, మహా:** మాది తెలంగాణ రాష్ట్రం... అందులో పోరాటాలకు పోరు గడ్డ అయిన ఓరుగల్లు బిడ్డలం.. పోరాడుతాం.. మా హక్కుల కోసం.. రాజ్యాంగబద్ధంగా పోరాడుతాం.. న్యాయంగా పోరాడుతాం.. అనుకున్నది సాధిస్తాం.. జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు సాధించి తీరుతామని వరంగల్ తూర్పు జర్నలిస్టులు ధీమా వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూమ్ సాధనకై దేశాయిపేట లోని లక్ష్మి మెగా టౌన్షిప్ లోని గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ముందు నిర్వహించిన నిరాహార దీక్ష శనివారం ఆరవ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు పలువురు నేతలు నాయకులు, ప్రజా సంఘాలు, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కొంతమంది నేతలు, నాయకులు, జర్నలిస్టులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చేవరకు తాము కూడా జర్నలిస్టులతో కలిసి పోరాడుతామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# నిర్ణయించిన తేదీ నాటికి పుష్కరాల పనులు పూర్తి చేయాలి

- ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి అభివృద్ధి పనుల పరిశీలన
- పనుల్లో వేగం పెంచాలన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**కాటారం, మహా :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లో మే నెల 15 నుండి 26 వరకు జరిగే సరస్వతి పుష్కరాల నేపథ్యంలో నిర్దేశిత సమయానికి సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం మహదేవ్ పూర్ మండలం లోని కాళేశ్వరం లో మే నెలలో జరుగనున్న సరస్వతి పుష్కరాల ఏర్పాటు పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. మొదటగా విఐపి ఘాట్ వద్ద నిర్మిస్తున్న సి సి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వాటర్ క్యూరింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంపు, మరుగుదొడ్ల నిర్మాణం, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న పనులను పరిశీలించారు. అక్కడి నుండి ప్రధాన ఘాట్ వద్దకు చేరుకొని ప్రధాన ఘాట్ వద్ద జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ చేపట్టిన పనులను పరిశీలించి విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. మే 15 నుండి 26 వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున తాత్కాలిక, ,శాశ్వత ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, కుమార్, డిపిఓ నారాయణ రావు, ఇరిగేషన్, విద్యుత్, పంచాయితీ రాజ్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

- దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్ చౌక్ వద్ద నిరసన ప్రదర్శన
- పెద్ద ఎత్తున పాల్గొన్న విహెచ్పి, భజరంగ్ దళ్ శ్రేణులు



**బాలాపూర్, మహా:** పశ్చిమ బెంగాల్ లో ముష్కర మూకలు హిందువుల పై దాడులు చేసి చంపడం దారుణమని,కేంద్ర ప్రభుత్వం వెంటనే అక్కడ రాష్ట్రపతి పాలన విధించాలని వి హెచ్ పి జాతీయ అధికార ప్రతినిధి రావి నూతల శశిధర్, వివేకానంద జిల్లా అధ్యక్షులు పురుషోత్తమ్ రెడ్డి అన్నారు.పశ్చిమ బెంగాల్ లో హిందువుల పై దాడులను ఖండిస్తూ శని వారం దిల్ సుఖ్ నగర్ రహదారి పై వి హెచ్ పి,భజరంగ్ దళ్ నిరసన కార్యక్రమం చేపట్టింది. వందలాది మంది వి హెచ్ పి,భజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వక్ఫ్ బోర్డు నవరణ బిల్లుకు వ్యతిరేకంగా కొందరూ ముష్కర మూకలు హిందువుల పై దాడులు చేసి చంపారని,ఆస్తులను ధ్వంసం చేసి లూటీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వందలాది మంది హిందువులు ఇండ్లను ఖాళీ చేసి పోయారని తెలిపారు. మమతా బెనర్జీ హిందువులకు రక్షణ కల్పించలేకపోతున్నారని, ఓటు బ్యాంక్ కోసం దేశ భద్రతకే ఆటంకంగా మారిందని వాపోయారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం పశ్చిమ బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించి హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం కార్పొరేటర్లు ప్రేమ్ మాహేశ్వర్ రెడ్డి,ఆకుల శ్రీవాణి,రంగ నరసింహ గుప్త,బీజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎంపీ ఎమ్మెల్యే కలెక్టర్**



**వరంగల్, మహా:** వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని ముద్దునూ రులో శనివారం సన్న బియ్యం లబ్ధిదారుడు చింత సురేష్ ఇందిరా దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పథకంతో లబ్ధిదారులు ఎంతో ఆనందంగా ఉన్నారని సన్న బియ్యం పంపిణీతో పేదలు కడుపు నిండుతుంది. అలాగే మీతో కలిసి భోజనం చేయడం సంతోషంగా ఉందని లబ్ధిదారుడు అన్నారు.

# వేసవిలో చలివేంద్రాలు చాలా ముఖ్యం


**వరంగల్ ఏసిపి నందిరాం నాయక్**



**వరంగల్, మహా:** వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు చాలా దోహదపడతాయని ముఖ్యంగా ఈ వేసవికాలంలో నగరంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ అన్నారు. ఈ సందర్భంగా మటెవాడ పోలీసులు ప్రజల భాగస్వామ్యంతో మటెవాడ పోలీస్ స్టేషన్ ఎదురుగా చలివేంద్రం తో పాటు మజ్జిగ కేంద్రాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మట్టెవాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి, ఎస్ఐ విఠల్, తో పాటు పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- మంచాల మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే
- రూ 4.72 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**రంగారెడ్డి జిల్లా, మహా:** రాష్ట్రంలోని అన్ని గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం అని విడతల వారీగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం మంచాల మండలంలోని ఆగాపల్లి, కాఘజ్ ఘాట్, జాపాల, అస్మత్ పూర్ గ్రామాల్లో పర్యటించిన ఆయన 4.72 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 12,69,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో అభివృద్ధి కొరకు ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఆరు గ్యారంటీలు అమలు చేయడంతో పాటు రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలతో పాటు అధిక నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, భూపతిగల్ల మహిపాల్, రాచర్ల వెంకటేశ్వర్లు, గుండమోని జయమ్మమల్లేష్, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సాతిరి ఎల్లేష్, కొర్ర పాండు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, ఎంపీడీఓ బాలశంకర్, ఎమ్మార్వో ప్రసాద్ రావు, డిఈ అబ్బాస్, ఏఈ మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భరత్ రెడ్డి, ఎడమ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పల్లాటి జయనందం, జెనిగే వెంకటేష్, రమేష్, మార సురేష్, ఎండి వాజీద్, ఎర్పుల రాజు, ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఫర్నిచర్ ధ్వంసం

**పోలీసులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**



**రంగారెడ్డి జిల్లా, మహా:** షాద్ నగర్ నియోజకవర్గం, ఫరూక్ నగర్ మండలం, గంట్లవెల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నిన్న, గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉండటంతో పాఠశాలకు తాళలు వేసి ఉంచారు. ఇది గమనించిన కొందరు ఆకతాయిలు అల్లరి మూకలు పాఠశాలలోకి చొరబడి, పాఠశాల దర్వాజాలకు ఉన్న తాళాలను పగలగొట్టి ఫ్యాన్లను, కిటికీలను ధ్వంసం చేశారు. అల్మారీలను పగులగొట్టి అందులో విలువైన వస్తువులను ధ్వంసం చేశారు. ఈ ఘటన పై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు పోలీసులకు పిర్యాదు చేశారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రజాస్వామ్య రాజ్యాంగ విలువలకు విఘాతం కలిగిస్తున్న బీజేపీ




**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలకు విఘాతం కలిగిస్తూ, మతాలమధ్య చిచ్చుపెట్టి, దేశంలో అలజడులకు కారణం అవుతున్న బీజేపీ విధానాలను లౌకికవాదులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పిలుపునిచ్చారు. మోత్కూర్ పార్టీ, కార్యాలయంలో, జరిగిన సిపిఎం పార్టీ మోత్కూర్ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న పేదరికం, పెరిగిన ధరలు, ఆర్థిక ఇబ్బందులు నిరుద్యోగం వంటి సమస్యల నుండి ప్రజల దృష్టి మళ్లించెందుకే, సంస్కరణల ముసుగులో లౌకికవాదం సమానత్వంపై దాడిచేస్తూ, మతపరమైన ఉద్రిక్తతల్ని రెచ్చగొట్టడానికి బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని, అన్ని మత సంస్థలకు సమానత్వం, సమన్యాయాన్ని నిర్ధారించటం ద్వారానే భారతదేశ లౌకిక విలువలను నిలబెట్ట గలదని అన్నారు. దేశంలో ఏ మతమైన తమ అత్యాత్మిక వ్యవహారాలను తాము సొంతంగా నిర్వహించుకునే హక్కును రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ద్వారా ఇచ్చిందని, బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణతో ముస్లింల మనోభావాలను దెబ్బ తీయడమే కాక, ఒక మత వ్యవహారాలలో ఇతర మతస్థులు కల్పించుకోవడం అనేది భారత రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని, అన్నారు. దేశ లౌకిక ప్రజాస్వామ్య, రాజ్యాంగ పునాధుల పరిరక్షణకు, దేశ ప్రజలు, కేంద్ర బీజేపీ విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి, సైదులు, విజయంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ ఛారిటబుల్ కంటి ఆసుపత్రి ప్రారంభోత్సవం



**హన్మకొండ, మహా:** సమాజ సేవ, నాయకత్వం, ప్రజలకు వివిధ సంక్షేమ కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ అంకితమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. రెవెన్యూ కాలనీలో లయన్స్ చారిటబుల్ ఐ.. హాస్పిటల్ ను వరంగల్ పార్లమెంటు సభ్యుల డాక్టర్ కడియం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం అన్నారు. లయన్స్ క్లబ్ వారి సేవలు నిస్వార్థమైనవని పేర్కొన్నారు. లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వారు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. ఉచిత కంటి పరీక్షలతో పాటు కంటి ఆపరేషన్ సేవలు అందించడం హర్షినీయం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. లయన్స్ చారిటబుల్ సేవలు అభినందనీయమని భవిష్యత్‌లో మరిన్ని సేవలు విస్తృతం చేయాలని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకట్ రెడ్డి, లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, లయన్స్ స్థానిక ఇంచార్జ్ దీపక్ భట్టాచారి, అడ్వైజర్ వెంకటేశ్వరరావు, లయన్స్ హాస్పిటల్ కోఆర్డినేటర్ వేణు, తదితరులు, పాల్గొన్నారు.

**ఎస్సీ,ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం**

హనుమకొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సన్మాన సమ్మేళన కార్యక్రమానికి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో గల వివిధ బార్ అసోసియేషన్ల నుండి బార్ ఎలక్షన్లలో గెలుపొందిన న్యాయవాదులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సన్మానం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సమస్యల పై స్పందిస్తూ 41 సిఆర్పిసి విషయంలో పార్లమెంట్ దృష్టికి తీసుకు వెళ్తానని, స్థానికంగా న్యాయవాదులకు కావలసినటువంటి హౌస్ ప్లాట్స్, జూనియర్ న్యాయవాదులకు స్టైపెండ్ లాంటి విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి తప్పకుండా అందించేటట్లు చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయకర్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతి అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం, ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి లావుడే సిద్ధు నాయక్, హనుమకొండ బార అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు, కొండపాకల కృష్ణ, నాగభూషణం, బండి మొగిలి, భాగ్యమ్మ, ముకేష్, రమేష్ నాయక్ తదితర న్యాయవాదులంతా పాల్గొన్నారు.

## ధన్నూర్ ప్రజల దశబ్దాల కల నెరవేర్చిన మంత్రి సీతక్క


- బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన.. హర్షం వ్యక్తం చేసిన ప్రజలు



**ఆదిలాబాద్, మహా :** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం ధన్నూర్ గ్రామ ప్రజల చిరకాల కోరిక అయినా హై లెవల్ వంతెన నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క హాజరయ్యారు.3 కోట్ల 30 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులకు ఆమె శంఖుస్థాపన చేశారు.ఆనాడు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ధన్నూర్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం బ్రిడ్జి ఇస్తున్నామని సీతక్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదని ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందని అన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు ఉండవని జొన్న పంట కూడా ఎకరానికి 14 క్వింటాల్ల చొప్పున కొనుగోళ్లు చేస్తున్నామని అన్నారు.రానున్న రోజుల్లో ఖచ్చితంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమం లో టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ,ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎమ్మెల్సీ దండే విఠల్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి ,మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి, బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## వైభవంగా ముగిసిన శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు

**నగర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్**



**వరంగల్, మహా:** ప్రసిద్ధ శ్రీ శ్రీ శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం, శనివారం స్వామివారి సుదర్శన చక్రస్నానం, పుష్ప యాగం కార్యక్రమం స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, ఈఓ ఎం భాస్కర్, ఆలయ చైర్మన్, ఎం సంజీవరావు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ అనిల్ మాట్లాడుతూ ఎంతో వైభవోపేతంగా నిర్వహిస్తున్న శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైన ఘట్టాలు మంత్రి కొండా సురేఖ చొరవతో బ్రహ్మోత్సవాలు ద్విగ్విజయంగా ముగిసాయి. ఇందుకు సహకరించిన ముదిరాజ్ రథసారథి చింతాకుల సునీల్ మరియు ముదిరాజ్ రథసారథులను సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా పుష్పయాగము లో సంగీత కచేరి చేసిన తోరణాల పద్మజ, వారి బృందం చక్రస్నానంలో అర్చకులు వరియోగుల వేణుమాధవస్వామి, వేణు స్వామి, రామస్వామి, వరుణ్, గోవిందస్వామి , శ్రావణ్ స్వామి, శ్రీకాంత్ స్వామి , క్రాంతి స్వామి, కిరణ్ స్వామి, మురళీ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసి సహాయ సహకారాలు అందించిన జిడబ్ల్యూఎంసి సిబ్బందికి, విద్యుత్ సిబ్బందికి , పోలీస్ శాఖ కు, ఆలయ సిబ్బందికి ,పుర ప్రముఖులకు, దాతలకు, ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు యాట సత్యనారాయణ ,గూడ శారద నాగరాజు, కొమ్ము రాజకుమార్, విశాల్ ,గజ్జల లింగమూర్తి బల్సుకురి గోపి,చందర్, సత్యం, మహేష్ ,బండి సురేష్ ,పద్మ, శ్రీనివాస్ ,ఇప్ప ఆదినారాయణ, రాజా కృష్ణ ,సాగర్, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజలకు.. న్యాయవ్యవస్థకు పారా లీగల్ వాలంటీర్స్ అనుసంధానకర్తలు

**న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కన్నయ్య లాల్**




**ములుగు,మహా :** ప్రజలకు న్యాయవ్యవస్థకు పారా లీగల్ వాలంటీర్లు అనుసంధానకర్తలుగా వ్యవహరించాలని న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి టీ కన్నయ్య లాల్ అన్నారు. శనివారం జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ములుగు జిల్లా కోర్టులో పారాలిగాల్ వాలంటర్స్ కీ న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి టి. కన్నయ్య లాల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి టి. కన్నయ్య లాల్ మాట్లాడుతు ప్రజలకు న్యాయ వ్యవస్థకు అనుసంధానకర్తగా పారా లీగల్ వాలంటీర్స్ ఉండాలని, చట్టాలపై ప్రజలలో అవగాహన కల్పించాలి, ఎలాంటి సమస్య వచ్చిన న్యాయ సేవా దృష్టికి తీసుకోరావాలని అని రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా హామీ ఇవ్వబడిన అన్ని హక్కులు, చట్టం ప్రకారం విధులను నిర్వర్తించాలి అని తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ చట్టాలపై అవగాహనా కల్పించారు.

## భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు

**పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్..**



**వరంగల్, మహా:** వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రం రైతు వైదిక లో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సులో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ భూములను రక్షించుకొనుటకు వారసత్వ భూములను తల్లిదండ్రుల అనుమతితోనే అనుభవించే హక్కును కల్పించిందని, ఈ చట్టం ద్వారా ప్రతి ఒక్కరి తల్లిదండ్రులను ఎంతో ప్రేమగా చూసుకోవాలని ఎంపీ బలరాం నాయక్ సూచించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కారం కోసమే భూ భారతి అన్నారు. గ్రామాల్లో అన్ని భూముల సమస్యలు త్వరితంగా పరిష్కారం అవుతాయని, ఎమ్మార్వో నుండి రాష్ట్ర రెవెన్యూ కమిషనర్ వరకు సమస్యలు పరిష్కారం అవుతాయని, భూముల సమస్యల పరిష్కారం 80 శాతం తహశీల్దార్ వద్దనే పరిష్కరించబడతాయని,ఆర్డీఓ 15 శాతం కలెక్టర్ 5 శాతం భాద్యతలు ఉంటాయి. లావని పట్టాల భూములను సేద్యం చేసుకొనే రైతుకు హక్కులు కల్పిస్తాం అన్నారు. నామ మాత్రము భూ సమస్యలు క్రమపద్ధతిలో పరిష్కారం చేస్తాం అన్నారు.

ప్రజా పాలన ప్రగతి బాట భూ భారతి చట్టం పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ 1999 పట్టాదారు పాసు బుక్ చట్టం నుండి ఆర్ఓఆర్ చట్టం 2020 లో కొన్ని సమస్యలు ఉత్పన్నమైనాయని, అందుకు ప్రజా పాలన ప్రభుత్వం భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం 2025 ను తెచ్చిందని అన్నారు. పట్టాదారు పాసు బుక్ ఉంటేనే భూమిపై భలం ఉంటుందని,ధరణి పోర్టర్ నుండి భూ భారతి పోర్టర్ ద్వారా సమస్యలు సత్వర పరిష్కారం అవుతాయి. భూముల పాసు బుక్ లో తప్పులు ఉన్నప్పుడు ఇప్పుడు ఉన్న పోర్టర్ ద్వారా సమస్యలను అప్పీల్ చేసుకోవచ్చునని అన్నారు.ఆర్డీఓ నుండి కలెక్టర్ వద్దకు అప్పీల్ వచ్చి సమస్యలు పరిష్కారం అవుతాయని అలాగే సర్వే వ్యవస్థ బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ వ్యవస్థలు బలోపేతం కాగానే పోర్టర్ వ్యవస్థ పూర్తి స్థాయిలో అమలు చేయబడుతుందని కుటుంబ సభ్యులు భూముల సమస్యలు స్థానిక ఎమ్మార్వో లు బాధితుల ఇండ్లల్లోకి వచ్చి సమస్యలు స్వయంగా పరిష్కారం చేస్తారని తెలిపారు. అధికారుల జవాబుదారీ తనంగా ఉండడానికి కొత్త భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని అన్నారు.

## జిల్లా ఆస్పత్రిలో శిశు మరణంపై నిర్ధారణ కమిటీ ఏర్పాటు



**ములుగు, మహా :** ములుగు జిల్లా కేంద్రంలోని సామాజిక ఆస్పత్రిలో శుక్రవారం జరిగిన శిశువు మరణంపై అడిషనల్ కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ మహేందర్ జీ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి తన చాంబర్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. బండారుపల్లి గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ బిల్లా ప్రవళిక భర్త చందు జిల్లా ఆస్పత్రిలో అడ్మిట్ అయినప్పటి నుండి డెలివరీ అయ్యేంత వరకు ఉన్న వివరాల రిపోర్టును పరిశీలించారు. నిర్ధారణ కమిటీతో చర్చించి పరిశీలన చేసిన అనంతరం పూర్తి వివరాలను కలెక్టర్ కు సమర్పించడం జరుగుతుందని అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ తెలియజేశారు.



# కోటి రూపాయల ఇళ్లే కొంటున్నారు..!

సొంతింటి కల సాకారం చేసుకునేందుకు నగరవాసులు ఎంతైనా ఖర్చు చేసేందుకు ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. జేబుకు భారం కాకుండా బడ్జెట్ ఇళ్లను కొని, తర్వాత బాధపడే బదులు.. భవిష్యత్తు అవసరాలను ముందుగానే ఊహించి అధిక విస్తీర్ణం కలిగిన ఖరీదైన గృహాలను కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో గ్రేటర్‌లో రూ.50 లక్షలలోపు ధర ఉండే అందుబాటు ఇళ్ల విక్రయాలు క్రమంగా తగ్గుతూ.. రూ.కోటి కంటే ఎక్కువ ధర ఉండే ప్రీమియం యూనిట్ల అమ్మకాలు పెరుగుతున్నాయి.

- హైదరాబాద్‌లో అందుబాటు ఇళ్లపై తగ్గుతున్న ఆసక్తి
- ప్రీమియం యూనిట్ల వైపు కస్టమర్ల మొగ్గు
- లగ్జరీ ప్రాపర్టీల రిజిస్ట్రేషన్లలో 17 శాతం వృద్ధి
- నైట్‌ఫ్రాంక్ ఇండియా నివేదిక వెల్లడి

హైదరాబాద్ నగరంలో ఈ ఏడాది మార్చిలో జరిగిన ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లలో అఫర్డబుల్ హౌసింగ్ వాటా 55 శాతంగా ఉంది. కానీ, గతేడాది ఇదే నెలలోని 60 శాతంతో పోలిస్తే మాత్రం ఈ విభాగం వాటా 14 శాతం మేర తగ్గింది. అదే రూ.కోటి కంటే ఖరీదైన ఇళ్ల వాటా ఏడాది కాలంలో 17 శాతం మేర పెరిగింది. మార్చిలో రిజిస్ట్రేషన్స్ అయిన మొత్తం ప్రాపర్టీలలో ఖరీదైన ఇళ్ల వాటా 19 శాతంగా ఉంది. గతేడాది ఇదే నెలలో ఈ విభాగం వాటా 15 శాతమే. దీని అర్థం.. గృహ కొనుగోలుదారులు అందుబాటు గృహాల నుంచి క్రమంగా ఖరీదైన ఇళ్ల వైపు మొగ్గు చూపిస్తున్నారని నైట్‌ఫ్రాంక్ ఇండియా నెలవారీ నివేదిక వెల్లడించింది.

**2 వేల చ.అ. కంటే విస్తీర్ణమైనవి..**

గత నెలలో రూ.2,480 కోట్ల విలువైన 3,509 అఫర్డబుల్ యూనిట్లు రిజిస్ట్రేషన్ అయ్యాయి. అయితే గతేడాది ఇదే నెలతో పోలిస్తే మాత్రం ఇది 14 శాతం తక్కువ. అలాగే రూ.50 లక్షల నుంచి రూ.కోటి మధ్య ధర ఉన్న 1,605 యూనిట్లు మార్చిలో రిజిస్ట్రేషన్ కాగా.. వీటి విలువ రూ.1,134 కోట్లు. 2024 మార్చితో పోలిస్తే ఈ విభాగంలోనూ రిజిస్ట్రేషన్లు 7 శాతం మేర తగ్గాయి. ఇక, రూ.కోటి కంటే ఖరీదైన ఇళ్లు గత నెలలో 1,213 రిజిస్ట్రేషన్ కాగా.. వీటి విలువ రూ.857 కోట్లు. అయితే గతేడాది మార్చితో పోలిస్తే మాత్రం ప్రీమియం ఇళ్ల విభాగంలో రిజిస్ట్రేషన్లు 17 శాతం, విలువలు 33 శాతం మేర వృద్ధి చెందాయి.

### రూ.4,471 కోట్ల విలువైన ప్రాపర్టీలు..

గ్రేటర్‌లో గత నెలలో 6,327 ప్రాపర్టీలు రిజిస్ట్రేషన్స్ అయ్యాయి. వీటి విలువ రూ.4,471 కోట్లు.. అయితే అంతకు క్రితం నెలతో పోలిస్తే ప్రాపర్టీల విలువ రూ.14 శాతం మేర, రిజిస్ట్రేషన్లు 6 శాతం వృద్ధి చెందాయి. ఫిబ్రవరిలో రూ.3,925 కోట్ల విలువైన 5,988 యూనిట్లు రిజిస్ట్రేషన్ అయ్యాయి. అయితే గతేడాది మార్చితో పోలిస్తే మాత్రం రిజిస్ట్రేషన్లు 8 శాతం తగ్గగా.. విలువ 4 శాతం మేర పెరిగింది. 2024 మార్చిలో రూ.4,275 కోట్ల విలువైన 6,870 యూనిట్లు రిజిస్ట్రేషన్ అయ్యాయి.

గతేడాది మార్చిలో 2 వేల చ.అ. కంటే విస్తీర్ణమైన ఇళ్ల వాటా 13 శాతంగా ఉండగా.. గత నెలకొచ్చే సరికి 16 శాతానికి పెరిగింది. 1,000 నుంచి 2,000 చ.అ. యూనిట్ల వాటా 71 శాతం నుంచి 68 శాతానికి తగ్గింది.

# ఇండియాకు ఎలాన్ మస్క్!.. ఎప్పుడో తెలుసా?


ప్రపంచకుబేరుడు 'ఎలాన్ మస్క్' ఈ ఏడాది చివర్లో భారతదేశాన్ని సందర్శిస్తానని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడటం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. శుక్రవారం మోదీతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన తర్వాత మస్క్ ఈ ప్రకటన చేశారు. సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణల్లో అమెరికాతో భాగస్వామ్యం కుదుర్చుకునేందుకు భారత్ కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్‌తో ఈ ఏడాది ప్రారంభంలో వాషింగ్టన్ డీసీలో జరిగిన సమావేశంలో పలు కీలక అంశాలను చర్చించినట్లు మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా పర్యటన సందర్భంగా మోదీ మస్క్‌ను కలిశారు. ఆ సమయంలో వీరిరువురు అంతరిక్ష అన్వేషణ, కృత్రిమ మేధస్సు.. స్థిరమైన అభివృద్ధిలో భారతీయ & అమెరికా సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం గురించి చర్చించారు. అయితే



ఎలాన్ మస్క్ ఇప్పటికే.. పలుమార్లు ఇండియాలో పర్యటించనున్నట్లు ప్రకటించారు. కానీ అవన్నీ వాయిదా పడ్డాయి. బహుశా ఈసారి పర్యటించే అవకాశం ఉందని, భారత్‌తో తమ బంధాన్ని బలపరచుకుంటారని తెలుస్తోంది.

**ఇండియాకు టెస్లా**

టెస్లా కంపెనీ ఇండియన్ మార్కెట్‌లోకి ప్రవేశం చేందుకు సన్నద్ధమవుతోంది. భారత ప్రభుత్వం విధించిన నిబంధనలకు లోబడి సంస్థ ఇక్కడ కార్యకలాపాలు సాగించేందుకు సిద్ధమవుతున్నట్లు అధికారులు ఇప్పటికే ప్రకటించారు. టెస్లా షోరూమ్ల కోసం ఇప్పటికే ముంబై, ఢిల్లీ నగరాలను ఎంపిక చేసినట్లు, ఉద్యోగుల నియామకాలను కూడా చేపడుతున్నట్లు వార్తలు వినిపించాయి. ఇదిలా ఉండగా ఈ మధ్యకాలంలోనే టెస్లా ఎలక్ట్రిక్ కారు.. ముంబై పూణే నేషనల్ హైవే మీద టెస్టింగ్ దశలో కనిపించింది. ఈ కారును మోడల్ వై కారు అని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికి గ్లోబల్ మార్కెట్లో అమ్ముడవుతున్న మోడల్ వై కార్ల కంటే కూడా.. టెస్టింగ్ సమయంలో కనిపించిన కారులో ఎక్కువ ఫీచర్స్ ఉండనున్నట్లు తెలుస్తోంది. అయితే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.




# మనుషులతో.. మరమనుషుల రన్నింగ్

టెక్నాలజీ వేగంగా పరుగులు పెడుతోంది.. దాదాపు అన్ని రంగాల్లోనూ రోబోల హవా కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో చైనా మనుషులతో పోటీగా మారథాన్‌లో పరుగులు పెట్టే రోబోట్‌లను ప్రవేశపెట్టింది. దీనికి సంబంధించిన వీడియో కూడా నెట్టింలో వైరల్ అవుతోంది. శనివారం (ఏప్రిల్ 19) చైనాలో నిర్వహించిన మారథాన్‌లో.. మనుషులతో పాటు రోబోలు పరుగులు పెట్టాయి. మనుషులతో.. మరమనుషులు పరుగులు పెట్టడం ప్రపంచంలో ఇదే మొదటిసారి కావడం గమనార్హం. మారథాన్‌లో పాల్గొన్న రోబోట్‌లను 20 కంటే ఎక్కువ కంపెనీలు అభివృద్ధి చేశాయి. రోబోట్‌లు మనుషులు మాదిరిగా కనిపించడానికి ప్రత్యేకంగా డిజైన్ చేయడం జరిగింది. ఏప్రిల్‌లో జరగనున్న మారథాన్ బీజింగ్‌లోని డాక్సింగ్ జిల్లాలో నిర్వహించనున్నట్లు, 21 కిమీ మేర డజన్ల కొద్దీ హ్యూమనాయిడ్ రోబోలు 12,000 మంది మానవ అథ్లెట్‌లతో పోటీ పడతాయని.. ఈ ఏడాది ప్రారంభంలోనే ఓ వార్త వెల్లడైంది. ఆ విధంగానే మారథాన్ నిర్వహించారు.

### చైనా హ్యూమనాయిడ్ రోబోలను ఎందుకు అభివృద్ధి చేస్తోంది


చైనాలో వృద్ధాప్య జనాభా పెరిగిపోవడంతో.. శ్రామిక శక్తి తగ్గుముఖం పట్టింది. దీంతో దేశం జనాభాపరమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ సమయంలో ఇతర దేశాలతో పోటీపడాలన్న.. ఆర్థిక వృద్ధిని పెంచాలన్నా శ్రామిక శక్తి అవసరం. దీనిని భర్తీ చేయడానికి చైనా హ్యూమనాయిడ్ రోబోలకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రోబోటిక్స్ ప్రకారం.. చైనీస్ క్లయింట్లు 2023లో 2,76,288 రోబోట్‌లను ఇన్‌స్టాల్ చేసారు. దీన్ని బట్టి చూస్తే.. ప్రపంచంలో ఉన్న మొత్తం రోబోట్‌లలో చైనాలో ఉన్న రోబోట్‌లు 51 శాతం అని సమాచారం.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# ఐదేళ్లలో రూ.20 లక్షలు
## ఈ పోస్టాఫీస్ స్కీమ్ గురించి తెలుసా?



ప్రతి మనిషి తన సంపాదనలో కొంత మొత్తాన్ని భవిష్యత్ కోసం తప్పకుండా దాచుకోవాలి. లేకుంటే ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని కొందరు చిన్న మొత్తాలలో సేవింగ్ చేసుకుంటుంటే.. మరికొందరు పిల్లల చదువులకు, వివాహం లేదా ఇల్లు కొనుగోలు చేయడానికి.. ఇలా కొంత పెద్ద మొత్తంలో కూడబెట్టాలనుకుంటున్నారు. అలాంటి వారికి 'పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీమ్' మంచి ఎంపిక అవుతుంది.

**5 సంవత్సరాల్లో 20 లక్షలు ఇలా..**

ఐదేళ్లలో పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ ద్వారా రూ. 20లక్షలు పొందాలంటే.. నెలకు రూ. 28,100 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఇలా ఐదేళ్లు ఈ పథకంలో డిపాజిట్ చేస్తే.. రూ. 20 లక్షలు చేతికి అందుతాయి. ఈ స్కీమ్ కింద పెట్టుబడిదారు 6.7 శాతం వార్షిక వడ్డీని పొందవచ్చు. ఇది త్రైమాసిక కాంపౌండింగ్ ఆధారంగా ఉంటుంది. అంటే.. వడ్డీ ప్రతి మూడు నెలలకు ఒకసారి మీ మొత్తం పెట్టుబడిన కొంత పెంచుతుంది.

- మొత్తం పెట్టుబడి (రూ. 28100 x 60 నెలలు): రూ. 16,86,000
- మీ పెట్టుబడికి వడ్డీ: రూ. 3,19,382
- మెచ్యూరిటీ మొత్తం: రూ. 20,05,382

రిస్క్ లేకుండా పొదుపు చేయడానికి పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ ఉత్తమమైన మార్గం. ఈ ప్లాన్‌ను మీరు నెలకు 100 రూపాయల పెట్టుబడితో కూడా ప్రారంభించవచ్చు. గరిష్ఠ పెట్టుబడి పరిమితి లేదు. ఈ పథకం పూర్తిగా ప్రభుత్వ హామీతో ఉంటుంది, కాబట్టి మీ డబ్బు పూర్తిగా సురక్షితం. వడ్డీ రేట్లలో మార్పులు ప్రతి మూడు నెలలకు సమీక్షించబడతాయి. కాబట్టి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఉద్యోగులు, వ్యాపారాలు చేసేవారు, గృహిణులు అందరూ ఈ పథకం నుండి ప్రయోజనం పొందవచ్చు.

# తూటాకు బలైన భారతీయ విద్యార్థిని

కెనడాలో ఓ భారతీయ విద్యార్థిని అనూహ్య రీతిలో ప్రాణాలు కోల్పోయింది. బస్సు కోసం ఎదురు చూస్తున్న టైంలో ఎక్కడి నుంచో ఆమెపైకి ఓ తూటా దూసుకొచ్చి ఛాతిలో దిగింది. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన భారతీయ కాన్సులేట్ జనరల్.. ఎక్స్ ద్వారా వివరాలు తెలియజేసింది. హామిల్టన్‌లోని మోహాక్ కాలేజీలో చదువుతున్న హర్‌సిమ్రత్ రంధవా(21).. బుధవారం సాయంత్రం 7.30గం. ప్రాంతంలో బస్టాప్‌లో వేచి ఉంది. ఆ సమయంలో అక్కడికి కాస్త దూరంలో రెండు కార్లు ఆగి ఉన్నాయి. ఉన్నట్లుండి వాటిల్లో ఉన్న వ్యక్తులు తుపాకులతో పరస్పరం కాల్పులు జరిపారు. ఈ క్రమంలో ఓ తుటా హర్‌సిమ్రత్ రంధవా శరీరంలోకి దూసుకెళ్లింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. హుటాహుటిన ఆమెను ఆస్పత్రికి తరలించారు. అయితే.. ఛాతీలో బుల్లెట్ దిగడంతో ఆమెకు తీవ్ర రక్తస్రావం జరిగిందని, ఆస్పత్రికి తరలించేలోపే ఆమె కన్నుమూసిందని వైద్యులు వెల్లడించారు. కాల్పుల సమయంలో పక్కనే ఉన్న ఓ ఇంట్లోకి బుల్లెట్లు దూసుకెళ్లాయని, అయితే అదృష్టవశాత్తూ ఎవరికీ ఏం జరగలేదని హామిల్టన్ పోలీసులు వెల్లడించారు. సీసీటీవీ ఫుటేజీ ద్వారా వివరాలు సేకరించిన అధికారులు.. దర్యాప్తునకు సహకరించాలంటూ స్థానికులకు విజ్ఞప్తి చేస్తున్నారు.




# సుప్రీం కోర్టే చెప్పింది..
## ఇక ములాఖత్‌లో ఏకాంతంగా..



''ఖైదీలతో జైళ్లన్నీ కిక్కిరిసిపోతున్నాయి. వాళ్ల మానసిక ఆరోగ్యం ఏమాత్రం బాగుండడం లేదు. కుటుంబాలతో వాళ్ల బంధాలు బలంగా ఉండాల్సిన అవసరం ఉంది. అందుకే భాగస్వాములతో శారీరకంగా కలిసేందుకు అనుమతి ఇవ్వండి. పైగా అది వాళ్లకు ఉన్న హక్కు కూడా'' అంటూ ఇటలీ సుప్రీం కోర్టు తాజాగా ఇచ్చి తీర్పు ఇది. ఈ తీర్పునకు అనుగుణంగానే.. ఇటలీ జైళ్లలో శుక్రవారం నుంచి శృంగార గదులు అందుబాటులోకి వచ్చాయి. ఉంబ్రియా రీజియన్‌లోని జైలులో ఓ ఖైదీని తన భార్యతో కలిసేందుకు అధికారులు అనుమతించారు. ఇందుకోసం అక్కడే లవ్ రూమ్ పేరిట ఓ గదిని ఏర్పాటు చేయించారు. సాధారణంగా ములాఖత్‌ల టైంలో పక్కనే గార్డులు పర్యవేక్షిస్తుంటారు. కానీ, ఈ ఏకాంత ములాఖత్‌లో ఎవరూ పక్కన ఉండడానికి వీల్లేదు. న్యాయ శాఖ ఈ తరహా ఏర్పాట్లకు సంబంధించి మార్గదర్శకాలను కూడా రూపొందించడం గమనార్హం. ఉత్తర ఇటలీలోని అస్టి కారాగారంలో ఉన్న ఓ ఖైదీ తాను మానసికంగా ఎంతో కుంగిపోయి ఉన్నానని, తనను తన భార్యతో శారీరకంగా కలిసేందుకు అనుమతించాలని ట్యూరిన్ కోర్టులో పిటిషన్ వేశాడు. అయితే అది తిరస్కరణకు గురైంది.

దీంతో అతను ఆ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అక్కడ అతనికి అనుకూలంగా తీర్పు వచ్చింది. తాజా గణాంకాల ప్రకారం.. ఇటలీ వ్యాప్తంగా జైళ్లలో 62 వేలమంది ఖైదీలు ఉన్నారు. ఇది జైళ్ల సామర్థ్యం కంటే 21 శాతం ఎక్కువ. అంతేకాదు తరచూ ఖైదీలు బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇందుకు మానసిక ఒత్తిడే కారణంగా తెలుస్తోంది. అయితే.. ఖైదీలకు కూడా హక్కులు ఉంటాయని, వాటిని అడ్డుకోవాలని చూడొద్దని జైళ్ల శాఖను కోర్టు ఆదేశించింది. ఈ క్రమంలోనే శృంగారానికి అనుమతించాలని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో ప్రిజనర్స్ రైట్స్ గ్రూప్ సంబురాలు చేసుకుంటోంది. అయితే ఈ తరహా ఏర్పాట్లు ఇటలీలోనే మొదటిసారి కాదు. ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్‌లాంటి యూరప్ దేశాల్లో ఈ తరహా ఏర్పాట్లు ఎప్పటి నుంచో ఉన్నాయి.

# యెమెన్ నౌకాశ్రయంపై అమెరికా భీకరదాడులు



దుబాయ్: యెమెన్‌లోని హౌతీ రెబల్స్ ఆధీనంలో ఉన్న చమురు నౌకాశ్రయంపై అమెరికా భీకర వైమానిక దాడులు జరిపింది. ఘటనలో 74 మంది చనిపోగా, 171 మంది గాయపడినట్లు హౌతీలు ప్రకటించారు. కాగా, హౌతీల లక్ష్యాలపై ట్రంప్ ప్రభుత్వం మార్చి 15 నుంచి కొనసాగిస్తున్న దాడుల్లో శక్తివంతమైంది ఇదేనని చెబుతున్నారు. గురువారం రాత్రి జరిగిన దాడితో రస్ ఇసా ఆయిల్ పోర్టులో భీకర శబ్ధాలతోపాటు భారీగా మంటలు వ్యాపించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దాడికి సంబంధించిన గ్రాఫిక్ ఫుటేజీని హౌతీలు విడుదల చేశారు. ఇరాన్ దన్నుతో చెలరేగుతున్న హౌతీల ప్రధాన ఆదాయ వనరును ధ్వంసం చేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ఒక ప్రకటనలో పేర్కొంది. గత పదేళ్లుగా ఈ ప్రాంతంలో భయోత్పాతం సృష్టించే హౌతీలకు అక్రమ ఆదాయం అందకుండా చేయడానికే ఈ దాడుల లక్ష్యమని తెలిపింది. శాంతియుతంగా జీవించాలని కోరుకునే యెమెన్ ప్రజలకు హాని తలపెట్టడం తమ ఉద్దేశం కాదని పేర్కొంది. అమెరికా దాడిని హౌతీలు తీవ్రంగా ఖండించారు. ఇది యెమెన్ సార్వభౌమత్వంపై చేసిన దాడిగా పేర్కొన్నారు.

# పిన్నాపురం గ్రీన్‌కో ప్రాజెక్ట్‌ను సందర్శించిన కేంద్రమంత్రి






కేంద్ర మంత్రి 'ప్రహ్లాద్ జోషి' శుక్రవారం పిన్నాపురంలోని.. గ్రీన్‌కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌ను సందర్శించి, దాని వేగవంతమైన పురోగతిని ప్రశంసించారు. గ్రీన్‌కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు.. ప్రపంచంలోనే మొట్టమొదటి, అతిపెద్ద జీడబ్ల్యుస్కేల్ ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్. ఇది 4000 మెగావాట్స్ సౌర విద్యుత్, 1000 మెగావాట్స్ పవన విద్యుత్, 1680 మెగావాట్స్ జలవిద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. మొత్తం మీద ఇది ఒక సైకిల్‌లో రోజుకు 10080 మెగావాట్స్ నిల్వ చేసే సామర్థ్యం చేసే కెపాసిటీ కలిగి ఉంది. తన పర్యటన గురించి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే మొట్టమొదటి, అతిపెద్దదైన పిన్నాపురంలో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్‌ను ఆచరణలో చూడటం గర్వకారణం. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతకు నిదర్శనం అని అన్నారు. ఈ సందర్భంగా గ్రీన్‌కో గ్రూప్ సీఈఓ & ఎండీ అనిల్ చలమలశెట్టి మాట్లాడుతూ.. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత, ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని పెంచుతుందని, అనుబంధ పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని.. ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని అన్నారు. అంతేకాకుండా.. ఈ ప్రాజెక్ట్ ఏటా 3.3 మిలియన్ టన్నుల $CO_2$ ఉద్గారాలను నివారించడానికి సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు.





# బీభత్సం సృష్టించిన తెలుగు నటుడి కారు




విలన్, సహాయ పాత్రలు చేస్తూ గుర్తింపు తెచ్చుకున్నాడు నటుడు బాబీ సింహా. స్వతహాగా తెలుగువాడే అయినప్పటికీ తమిళంలో బాగా పాపులారిటీ సొంతం చేసుకున్నాడు. తాజాగా ఇతడి కారు వల్ల పలువురికి గాయాలయ్యాయి. ఇంతకీ ఏం జరిగిందంటే? నటుడు బాబీ సింహకు చెందిన కారు.. శనివారం ఉదయం ఎక్కడుతంగల్‌చెన్నై ఎయిర్ పోర్ట్ రోడ్డులో వెళ్తున వాహనాలపై దూసుకెళ్లింది. ఈ సంఘటనలో సుమారు ఆరు వాహనాలు ధ్వంసం కాగా.. పలువురికి గాయాలు కూడా అయ్యాయి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేశారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉండటం వల్లే ఇలా జరిగిందని పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలోనే కారు డ్రైవర్ ని అరెస్ట్ చేశారు. ఇదంతా జరిగిన టైంలో బాబీ సింహ కారులో లేరని పోలీసులు తేల్చారు. తమిళ మూవీ 'జిగర్తాండ'తో మంచి ఫేమ్ సంపాదించిన బాబీ సింహా.. పేట, వాల్తేరు వీరయ్య, డిస్కో రాజా, 777 చార్లీ, సలార్, ఇండియన్ 2 తదితర చిత్రాల్లో నటించి తెలుగు, తమిళ, కన్నడ ప్రేక్షకులకు పరిచయమయ్యాడు.

## ఊర్వశీ రౌతేలా, అర్చకులు మధ్య వివాదం..

# క్లారిటీ ఇచ్చిన టీమ్

బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా తనకు దక్షిణాదిన గుడి కట్టి తీరాల్సిందేనని చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు దారితీసింది. ఉత్తరాఖండ్‌లో తనకు ఓ గుడి కట్టారని. ఆపై బద్రీనాథ్‌కు దగ్గర్లోనే ఊర్వశి దేవాలయం ఉందని ఒక ఇంటర్వ్యూలో ఆమె కామెంట్ చేశారు. ఎప్పుడూ ఏదో వివాదంలో చిక్కుకునే ఈ బ్యూటీ మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఆమె చేసిన వ్యాఖ్యలపై తాజాగా తన టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఆమె చేసిన కామెంట్‌స్‌ను ప్రజలు తప్పుగా అర్థం చేసుకున్నారని ఊర్వశీ టీమ్ పేర్కొంది. 'ఊర్వశీ తన పేరు మీద ఆలయం ఉందని మాత్రమే చెప్పారు. కానీ, అది తన ఆలయమని ఆమె ఎక్కడా చెప్పలేదు. అయితే, కొందరు ఆమె వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకుని విమర్శలు చేస్తున్నారు. మీరందరు కూడా మరోసారి ఊర్వశీ మాట్లాడిన వీడియోను చూడండి. అప్పుడు ఆమె మాటలను అర్థం చేసుకుంటారని అందరినీ కోరుతున్నాం. ఢిల్లీ యూనివర్సిటీలో ఊర్వశీ ఫోటోకు దండలు వేసి పూజలు చేస్తారని చెప్పడం నిజమే.. కావాలంటే ఎవరైనా విచారించుకోవచ్చు. ఇప్పటికే పలు ఫోటోలు, వీడియోలు కూడా వైరల్ అయ్యాయి. ప్రస్తుతం కూడా అందుబాటులో ఉన్నాయి. ఆమె వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకుని అవమానకరమైన కామెంట్లు చేయడం చాలా దారుణం. అందరినీ గౌరవించండి.' అంటూ ఊర్వశీ టీమ్ ఒక పోస్ట్ చేసింది. బద్రీనాథ్‌కు ఎవరైనా వెళితే పక్కనే ఉన్న తన ఆలయాన్ని సందర్శించాలని ఊర్వశీ కోరడంతో బద్రీనాథ్ సమీపంలోని ఆలయాల అర్చకులు భగ్గుమన్నారు. ఊర్వశీ తన వ్యాఖ్యలతో భక్తులను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు తెలిపారు. ఇలాంటి పద్ధతి ఎంతమాత్రం మంచిది కాదని వార్నింగ్ ఇచ్చారు. బద్రీనాథ్ సమీపంలో ఉన్న బామ్నిలో ఊర్వశీ పేరుతో ఒక ఆలయం ఉన్నమాట వాస్తవమేనని అర్చకులు క్లారిటీ ఇచ్చారు. కానీ, ఆ ఆలయానికీ, ఊర్వశీకి ఎలాంటి సంబంధం లేదని వారు తెలిపారు.

# మరో శ్రీదేవి కావాలంటే తమన్నా ఇంకో జన్మ ఎత్తాలి: ఖుషి కపూర్



దక్షిణాది నుంచి ఉత్తరాదికి వెళ్లి ఒక ఊపు ఊపిన కథానాయికల్లో నెం.1 స్థానంలో ఉంటారు శ్రీదేవి. భారతీయ సినిమాకు 'మొదటి మహిళా సూపర్ స్టార్'గా శ్రీదేవి మూస పద్ధతులను బద్దలు కొట్టారు. కామెడీ నుంచి ట్రాజెడీ వరకు వైవిధ్యమైన శైలిలో విస్తృతమైన పాత్రలను పోషించారు. దాదాపు 50 సంవత్సరాలకు పైగా తెలుగు, తమిళం, హిందీ, మలయాళం కన్నడ భాషా చిత్రాలతో ఆమె కెరీర్ నలుదిశలా విస్తరించింది.

**సౌత్.. నార్త్.. అన్నింటా తనదే హవా**

దక్షిణాదిలో అన్ని భాషా చిత్రాల్లో విజయాలు ఒకెత్తయితే బాలీవుడ్‌లో మరో ఎత్తు. 'మిస్టర్ ఇండియా,' 'సద్మా,' 'హిమ్మత్వాలా,' 'ఖుదా గవా,' ''లాడ్లా,' 'జుదాయి,' 'ఇంగ్లీష్ వింగ్లీష్' వంటి సూపర్ హిట్‌స్‌తో ఆమె బాలీవుడ్ ప్రేక్షకుల కలలరాణిగా కళకళలాడారు. ఆమె చివరి చిత్రం క్రైమ్ థ్రిల్లర్ 'మామ్' 2017లో విడుదలైంది. ఇది అందరికీ తెలిసిన శ్రీదేవి.. అయితే తెలియని శ్రీదేవి గురించి ఎలా తెలుస్తుంది?

**శ్రీదేవి బయోపిక్‌లో నటించాలనుంది: తమన్నా**

ఇప్పుడు బయోపిక్‌ల శకం నడుస్తోంది. సిల్క్ స్మిత నుంచి శ్రీదేవి దాకా తారల జీవితాలను తెరకెక్కించాలని సినిమా పరిశ్రమ ఉవ్విళ్లూరుతోంది. గత కొంత కాలంగా శ్రీదేవి జీవిత కథను సినిమాగా రూపొందించాలన్న చర్చలు నడుస్తున్నాయి. అదే సమయంలో ఆ పాత్రను ఎవరు పోషిస్తే బాగుంటుంది? అనే చర్చ కూడా వస్తోంది. ఈ నేపథ్యంలో దివంగత తార శ్రీదేవి ''సూపర్ ఐకానిక్'' కాబట్టి తెరపై ఆమె పాత్రను పోషించాలనుకుంటున్నట్లు నటి తమన్నా భాటియా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. 'శ్రీదేవి, మేడమ్. సూపర్ ఐకానిక్ ఆమె నాకు ఇన్స్పిరేషన్. చిన్నప్పటి నుంచీ ఆమె సినిమాలు చూస్తూ పెరిగాను.. నేను ఎప్పుడూ మెచ్చుకునే వ్యక్తి ఆమె' అని తమన్నా భాటియా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. మరి నిజంగా తమన్నాకు శ్రీదేవి పాత్ర పోషించి మెప్పించే స్థాయి ఉందా? ఈ ప్రశ్నకు సినీ పండితుల నుంచి ఇంకా సరైన సమాధానం రాలేదు కానీ.. శ్రీదేవి చిన్న కుమార్తె నుంచి పదునైన సమాధానమే వచ్చింది.

# దసరా నటుడు అరెస్ట్




మలయాళ ప్రముఖ నటుడు షైన్ టామ్ చాకో డ్రగ్స్ కేసులో పోలీసుల విచారణలో పాల్గొన్నాడు. కొద్దిరోజుల క్రితం కొచ్చిలోని ఓ హోటల్‌లో డ్రగ్స్ వినియోగిస్తున్నారన్న సమాచారం రావడంతో పోలీసులు రైడ్ నిర్వహించారు. పోలీసుల రాకను గుర్తించిన షైన్ టామ్ చాకో అక్కడినుంచి పరారైనట్లు కొన్ని వీడియోలు వైరల్ అయ్యాయి. మూడో అంతస్తు నుంచి దూకి అక్కడి నుంచి ఆయన పారిపోయాడు. ఆ విజువల్స్ ఆధారంగా ఆయనకు నోటీసులు ఇచ్చారు. తాజాగా పోలీసు విచారణకు తన న్యాయవాదితో హాజరయ్యారు. ఎర్నాకుళం నార్త్ పోలీస్‌స్టేషన్‌కు ఆయన వచ్చారు. విచారణ అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. కాగా షైన్ టామ్ చాకో డ్రగ్స్ తీసుకుంటారని గతంలోనే పలుమార్లు వార్తలు వచ్చాయి. రీసెంట్‌గా మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన నటి విన్సీ సోనీ అలోషియన్ కూడా ఆయనపై పదునైన విమర్శలు చేసింది. సినిమా సెట్‌లోనే ఆయన డ్రగ్స్ తీసుకున్నాడని చెప్పింది. ఆ సమయంలో తన పట్ల చాలా అభ్యంతరకరంగా ఆయన వ్యవహరించారని ఆమె చెప్పింది. దసరా మూవీతో తెలుగులో క్రేజ్ తెచ్చుకున్న మలయాళ నటుడు షైన్ టామ్ చాకో. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో విలన్‌గా ప్రేక్షకులను మెప్పించారు. గతేడాది విడుదలైన టాలీవుడ్ మూవీ దేవరలోనూ కీలక పాత్ర పోషించారు. ఇటీవల విడుదలైన అజిత్ కుమార్ గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రంలోనూ కనిపించారు. గతంలో ఓ డ్రగ్స్ కేసులో ఆయన నిర్దోషిగా బయటపడిన సంగతి తెలిసిందే. 2015లో అతనిపై నమోదైన కేసులో షైన్ టామ్ చాకో కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. గతంలో వీరంతా కొకైన్ సేవించారని పోలీసులు కేసు నమోదు చేశారు.

## క్రీడా వార్తలు | SPORTS NEWS

# ఢిల్లీపై గుజరాత్ విజయం

## అవకాశం ఉన్నా సెంచరీ పూర్తి చేయలేకపోయిన బట్లర్



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఇవాళ (ఏప్రిల్ 19) మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఢిల్లీ బ్యాటర్లలో అక్షర్ 39, అశుతోష్ శర్మ 37, కరుణ్ నాయర్, ట్రిస్టన్ స్టబ్స్ తలో 31, కేఎల్ రాహుల్ 28, అభిషేక్ పోరెల్ 18, విప్రాజ్ నిగమ్ 0, డొనోవన్ ఫెరియెరా 1, స్టార్క్ 2 (నాటౌట్), కుల్దీప్ 4 (నాటౌట్) పరుగులు చేశారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 4 వికెట్లు తీయగా.. సిరాజ్, అర్షద్ ఖాన్, ఇషాంత్ శర్మ, సాయికిషోర్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన గుజరాత్ ఆదిలోనే శుభ్‌మన్ గిల్ (7) వికెట్ కోల్పోయినప్పటికీ.. జోస్ బట్లర్ వీరోచిత ఇన్నింగ్స్ (97 నాటౌట్) కారణంగా 19.2 ఓవర్లలో (3 వికెట్ల నష్టానికి) లక్ష్యాన్ని చేరుకుంది. గుజరాత్ బ్యాటర్లలో సాయి సుదర్శన్ 36, రూథర్‌ఫోర్డ్ 43, తెవాతియా 11 పరుగులు (నాటౌట్) చేశారు. ఢిల్లీ బౌలర్లలో ముకేశ్ కుమార్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు. ఈ గెలుపుతో గుజరాత్ ఢిల్లీని వెనక్కు నెట్టి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి ఎగబాకింది. ప్రస్తుతం గుజరాత్, ఢిల్లీ, పంజాబ్ తలో 10 పాయింట్లతో తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి.

**పాపం బట్లర్**

ఈ మ్యాచ్‌లో బట్లర్‌కు సెంచరీ పూర్తి చేసే అవకాశం ఉన్నా 97 పరుగుల వద్ద అజేయంగా నిలిచిపోయాడు. చివరి రెండు ఓవర్లలో గుజరాత్ గెలుపుకు 15 పరుగులు అవసరమైన తరుణంలో బట్లర్ 96 పరుగుల వద్ద ఉన్నాడు.

**ఎంత పని చేశావయ్యా తెవాతియా..?**

అయితే 19వ ఓవర్‌ను ముకేశ్ కుమార్ అద్భుతంగా బౌల్ చేయడంతో ఆ ఓవర్‌లో బట్లర్ సెంచరీ కోసం రిస్క్ చేయలేకపోయాడు. చివరి ఓవర్‌లో అయినా మూడంకెల స్కోర్‌ను అందుకుందామా అంటే తెవాతియా అతనికి అడ్డుపడ్డాడు. జట్టు గెలుపుకు 10 పరుగులు అవసరమైన తరుణంలో వరుసగా సిక్సర్, బౌండరీ కొట్టి గుజరాత్‌ను విజయతీరాలకు చేర్చాడు. దీంతో బట్లర్ చేసేదేమీ లేక జట్టు గెలుపును ఆస్వాదించాడు.

**విరాట్ రికార్డు సమమయ్యేది...**

ఈ మ్యాచ్‌లో బట్లర్ సెంచరీ పూర్తి చేసి ఉంటే ఐపీఎల్‌లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లి రికార్డును సమం చేసేవాడు. విరాట్ ఐపీఎల్‌లో 8 సెంచరీలు చేయగా.. బట్లర్ ఖాతాలో 7 సెంచరీలు ఉన్నాయి. విరాట్ రికార్డును సమం చేసేందుకు బట్లర్‌కు ఇంతకంటే మంచి అవకాశం రాదు. తెవాతియా కారణంగా బట్లర్ చరిత్రలోనే నిలిచిపోయే అవకాశాన్ని కోల్పోయాడు. ఏదిఏమైనా ఈ మ్యాచ్‌లో బట్లర్ వీరోచిత ఇన్నింగ్స్ కారణంగానే గుజరాత్ గెలిచింది. సెంచరీ పూర్తి చేసుంటే అతని టాలెంట్‌కు తగ్గ గుర్తింపు దక్కేది.

# గెలుపు వాకిట బోర్లా పడిన రాయల్స్..


## ఉత్కంఠ పోరులో లక్నోను గెలిపించిన ఆవేశ్ ఖాన్



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఇవాళ (ఏప్రిల్ 19) రాత్రి జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై లక్నో సూపర్ జెయింట్స్ 2 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేయగా.. రాయల్స్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 178 పరుగులకే పరిమితమైంది. చివరి ఓవర్‌లో రాయల్స్ గెలుపుకు 9 పరుగులు అవసరం కాగా.. ఆవేశ్ ఖాన్ అద్భుతంగా బౌలింగ్ చేసి కేవలం 6 పరుగులే ఇచ్చాడు. లక్నో ఇన్నింగ్స్‌లో మార్క్రమ్ 66, ఆయుశ్ బదోని 50 పరుగులు చేయగా.. ఆఖర్లో అబ్దుల్ సమద్ 10 బంతుల్లో 30 పరుగులతో అజేయంగా నిలిచాడు. మిచెల్ మార్ష్ (4), పంత్ (3) విఫలమయ్యారు. రాజస్థాన్ బౌలర్లలో హసరంగ 2 వికెట్లు పడగొట్టగా.. జోఫ్రా ఆర్చర్, సందీప్ శర్మ, తుషార్ దేశ్‌పాండే తలో వికెట్ దక్కించుకున్నారు. ఛేదనలో యశస్వి జైస్వాల్ (74), వైభవ్ సూర్యవంశీ (34), రియాన్ పరాగ్ (39) అద్భుతంగా ఆడినప్పటికీ.. రాయల్స్ ఒత్తిడికి చిత్తై గెలుపు వాకిట బోర్లా పడింది. రాయల్స్ ఈ సీజన్‌లో ఇలా ఓడటం ఇది రెండో సారి. ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లోనూ రాయల్స్ గెలుస్తుందనుకుంటే సూపర్ వరకు వెళ్లి ఓటమిపాలైంది. ఆవేశ్ ఖాన్ (40373) ఒంటిచేత్తో రాయల్స్ నుంచి మ్యాచ్‌ను లాగేసుకున్నాడు.

# కెరీర్‌లో తొలి బంతికే సిక్సర్..

## చరిత్ర పుటల్లోకెక్కిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ



14 ఏళ్ల 23 రోజుల వయసులోనే ఐపీఎల్ అరంగేట్రం చేసి లీగ్‌లో అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించిన రాజస్థాన్ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ.. ఐపీఎల్ కెరీర్‌లో తానెదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచి మరో రికార్డు నెలకొల్పాడు. క్యాష్ రిచ్ లీగ్‌లో తొలి బంతికే (కెరీర్‌లో) సిక్సర్ బాదిన 10వ ఆటగాడిగా రికార్డుల్లోకెక్కాడు.

**ఐపీఎల్ కెరీర్‌లో తొలి బంతికే సిక్సర్ బాదిన ఆటగాళ్లు..**

రాబ్ క్వినీ (RR), కెవోన్ కూపర్ (RR), ఆండ్రీ రస్సెల్ (KKR), కార్లోస్ బ్రాత్‌వైట్ (DD), అనికేత్ చౌదరి (RCB), జావోన్ సియర్ల్స్ (KKR), సిద్దేష్ లాడ్ (MI), మహేష్ తీక్షణ (CSK), సమీర్ రిజ్వీ (CSK), వైభవ్ సూర్యవంశీ (RR)

**ఐపీఎల్ చరిత్రలో అత్యంత పిన్న వయస్కులైన ఆటగాళ్లు..**

**14y 23d - వైభవ్ సూర్యవంశీ (RR) vs LSG, 2025**
**16y 157d - ప్రయాస్ రే బర్మన్ (RCB) vs SRH, 2019**
**17y 11d - ముజీబ్ ఉర్ రెహ్మాన్ (PBKS) vs DC, 2018**
**17y 152d - రియాన్ పరాగ్ (RR) vs CSK, 2019**
**17y 179d - ప్రదీప్ సాంగ్వాన్ (DC) vs CSK, 2008**

మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. లక్నో ఇన్నింగ్స్‌లో మార్క్రమ్ 66, ఆయుశ్ బదోని 50 పరుగులు చేయగా.. ఆఖర్లో అబ్దుల్ సమద్ 10 బంతుల్లో 30 పరుగులతో అజేయంగా నిలిచాడు. మిచెల్ మార్ష్ (4), పంత్ (3) విఫలమయ్యారు. రాజస్థాన్ బౌలర్లలో హసరంగ 2 వికెట్లు పడగొట్టగా.. జోఫ్రా ఆర్చర్, సందీప్ శర్మ, తుషార్ దేశ్‌పాండే తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం ఛేదనకు దిగిన రాయల్స్ ఆది నుంచే దూకుడుగా ఆడుతుంది. తొలి బంతికే సిక్సర్ కొట్టిన సూర్యవంశీ 20 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 34 పరుగులు చేసి ఔటయ్యాడు. అనంతరం శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో ఆవేశ్ ఖాన్‌కు క్యాచ్ ఇచ్చి నితీశ్ రాణా (8) ఔటయ్యాడు. 10 ఓవర్ల తర్వాత రాయల్స్ స్కోర్ 94/2గా ఉంది. యశస్వి జైస్వాల్ (52), రియాన్ పరాగ్ క్రీజ్‌లో ఉన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com